Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 213 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 30-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

## స్కూళ్లు, కాలేజీల్లో ఫేషియల్ రికగ్నిషన్..

- విద్యావ్యవస్థపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి కొత్త విధానం వర్తింపు
- విద్యాసంస్థల నిర్మాణ పనులన్నీ ఒకే ఏజెన్సీకి అప్పగింత
- బాలికల పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కొత్త విధానం ద్వారా హాజరు శాతం మెరుగుపడటంతో పాటు, వృత్తి విద్యా సంస్థల్లోని లోపాలను సరిదిద్దవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో (ఐసీసీసీ) విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నిచోట్లా మౌలిక వసతులను మెరుగుపరిచి, మెరుగైన బోధనా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు తరగతి గదులు, వంటశాలలు, టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులను వేర్వేరు ఏజెన్సీలకు అప్పగించడం సరైన పద్ధతి కాదని సీఎం అన్నారు. నాణ్యత, పర్యవేక్షణ, నిధుల వినియోగంలో పారదర్శకత కోసం ఈ నిర్మాణ పనులన్నింటినీ ఒకే విభాగానికి అప్పగించాలని ఆదేశించారు. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కే (ఈడబ్ల్యూఐడీసీ) ఈ బాధ్యతలు అప్పగించాలని ఆయన తేల్చిచెప్పారు.

మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను గ్రీన్ ఛానెల్ ద్వారా తక్షణమే క్లియర్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని హెచ్చరించారు. అదేవిధంగా, 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద చేపట్టిన పారిశుధ్య పనుల బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, వంట కోసం సోలార్ ప్యానెళ్లతో కూడిన కంటైనర్ కిచెన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.
క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించిన సీఎం, అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను (పీఈటీలు) నియమించుకోవాలని తెలిపారు. సంక్షేమ గురుకులాల్లోని బాలికలకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించడంపైనా సమావేశంలో చర్చించారు. విద్యా రంగంపై చేసే ఖర్చును పెట్టుబడిగా భావించాలని సీఎం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులే చదువుతున్నందున, గత 10 ఏళ్లలో చదివిన వారి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.
తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక సార్లు ప్రకటించిన రేవంత్ సర్కార్.. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. దానిలో భాగంగానే.. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన

మిగితా 2లో



## పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం

- చైనాతో బంధంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. ఆ మూడే ఆధారం!
- జపాన్ పర్యటనలో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి
- ఎస్సీఓ సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌కు ప్రధాని పయనం
- భారత్-చైనా బంధం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఇరు దేశాల కలయిక అవసరం

న్యూఢిల్లీ : భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది కజన్‌లో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలలో సానుకూల పురోగతి కనిపిస్తోందని మోదీ గుర్తు చేశారు. "భూమిపై అతిపెద్ద దేశాలు, పొరుగున ఉన్న భారత్-చైనాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే, అది కేవలం ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు కూడా ఎంతో మేలు చేస్తుంది," అని

మిగితా 2లో



## భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం

- మంత్రి సీతక్క

హైదరాబాద్ : రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని

మిగితా 2లో

## ఐదేళ్లపాటు పరిహారం




న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణల వల్ల ఏటా రూ. 2 ల క్షల కోట్ల ఆదాయం నష్టపోయే అవకాశం ఉ ందని, అందువల్ల ప్రత్యామ్నాయంగా అన్ని రాష్ట్రాలకు ఐదేళ్ల పాటు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శు క్రవారం డిమాండ్ చేశాయి. పన్ను రేటు తగ్గింపు తర్వాత వ్యాపారాలు గిట్టుబాటు గా ఉండే విధంగా రక్షణ కల్పించడానికి ఓ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని 8 ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మంత్రులు కోరారు. దీనివల్ల సామాన్యులకు కేంద్రం ఆశించిన ప్రయోజనాలు చేరతాయని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, , తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల మం త్రులు ఈ మేరకు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పన్ను రేటు కొనసాగించడానికి ప్రతిపాదించిన 40 శాతం రేటుకు అదనంగా, విలాస వస్తువులపై అదనపు సుంకాలను విధించాలని ఈ రాష్ట్రాలు సూచించాయి. ఈ లెవీ

మిగితా 2లో

## ఇదా.. ప్రజాపాలన?



హైదరాబాద్ : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జ రిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని, కా నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

మిగితా 2లో

## 'రామసేతు'పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు



2




## ఆంధ్రప్రదేశ్ నీటి దోపిడీ

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బేసిన్ వెలుపల నీటి దోపిడికి పాల్పడుతోందని, ఇప్పటికే 40 టీఎంసీల నీ టిని మళ్లించిందని తెలంగాణ నీటిపారుదల శా ఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. శుక్రవారం న్యూఢిల్లీలో కృష్ణా జలవివాదాల ట్రిబ్యూనల్ జస్టిస్ బ్రజేష్ కుమార్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఎదుట తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్ తన వాదనల ను బలంగా వినిపించారు. ఎపి సర్కారు నీటి మ ళ్లింపు అంశాలపై ఉ దాహరణలతో సహా ట్రిబ్యూనల్ దృష్టికి తీసుకువచ్చారు.
తెలుగు గంగా ప్రా జెక్టు ఎలాంటి నీటి కేటాయింపులు లేకుండానే కృష్ణా బేసిన్ వెలుపల 40 టీఎంసీల నీటిని మ ళ్లించిందని ఆరోపించారు. తీవ్రంగా నీటి కొర త ఉన్న ఏడాదిలో కూడా నీటిమళ్లింపులు జరిగాయన్నారు. బేసిన్ అవతల వినియోగం వల్ల రి టర్న్ ఫ్లోలు బేసిన్‌లో అందుబాటులో ఉండడం లేదని వైద్యనాథన్ ట్రైబ్యునల్ దృష్టికి తీసుకు వ చ్చారు. బేసిన్ అవతల ప్రాజెక్టులకు ఎటువంటి కేటాయింపులను పరిగణనలోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు. బేసిన్ వెలుపల ప్రాజెక్టుల కు నీటి మళ్లింపు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్‌డీఎస్) కేటాయింపులు, శ్రీశైలం,

మిగితా 2లో

# గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

గణేశ్ నిమజ్జనాన్ని సజావుగా, సురక్షితంగా నిర్వహించేందుకు వీలుగా జీహెచ్ఎంసీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. పోలీస్ శాఖ, హైడ్రా, ట్రాఫిక్, రెవెన్యూ, ఇరిగేషన్ , వాటర్ బోర్డు, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి , పర్యాటక శాఖ, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేస్తూ, నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా జరిగేలా పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసింది.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కు ఆస్కారం లేకుండా గణేష్ నిమజ్జనం ఆధ్యాత్మిక వాతావరణంలో సాఫీగా జరిగేలా కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రధాన చెరువులతో పాటు 74 కృత్రిమ కుంటలలో నిమజ్జనం ఈసారి నిమజ్జనం హుస్సేన్ సాగర్, సరూర్ నగర్ చెరువు, ఐడిఎల్ చెరువు, సఫిల్‌గూడ చెరువు, సున్నం చెరువు సహా 20 ప్రధాన చెరువుల్లో జరుగుతుంది. అదనంగా 74 కృత్రిమ నిమజ్జన కేంద్రాలు (బేబీ పాండ్లు, మట్టికుంటలు, తవ్వక కుంటలు, పోర్టబుల్ ట్యాంకులు, మొబైల్ కుంటలు) జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది.

తద్వారా ప్రధాన చెరువుల పై ఒత్తిడి తగ్గనుంది. నిమజ్జనం వేగంగా, సురక్షితంగా, సాఫీగా జరిగేలా 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లు సిద్ధం చేశారు. పర్యాటక శాఖ,హైడ్రా సమన్వయంతో హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యేకంగా 9 పడవలు, 16 డీఆర్ఎఫ్ బృందాలు, 200 ఈతగాళ్లను జీహెచ్ఎంసీ అందుబాటులో ఉంచుతుంది. 839.42 కి.మీ. ఊరేగింపు మార్గాల్లో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, వేలాడే వైర్ల తొలగింపు పనులు పూర్తయ్యాయి.14,486 శానిటేషన్ సిబ్బంది, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు మూడు షిఫ్ట్ లలో నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తారు. గణేష్ మండపాల వద్ద వ్యర్థాల సేకరణకు 5 లక్షల ట్రాష్ బ్యాగులు పంపిణీ చేశారు. అదనంగా 2,000 స్వీపర్లు, 102 మినీ టిప్పర్లు, 125 జేసీబీలు, 30 స్వీపింగ్ మెషిన్లు నిమజ్జన దినాన చెత్త తొలగింపులో పాల్గొంటాయి. ప్రజల కోసం 309 మొబైల్ టాయిలెట్స్, 56,187 లైటింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఆరోగ్య భద్రత కోసం 7 మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ లతో మూడు షిఫ్ట్ లలో పని చేస్తున్నారు.



# స్కూళ్లు, కాలేజీల్లో ఫేషియల్ రికగ్నిషన్..

సీఎం రేవంత్‌రెడ్డి... తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో బోధన విషయంలో సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు.దతెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక సార్లు ప్రకటించిన రేవంత్ సర్కార్.. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. దానిలో భాగంగానే.. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో బోధన విషయంలో సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు నుంచి విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన బిల్లులు త్వరితగతిన చెల్లించాలని ఆదేశించారు. ఇక విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం

ప్రధాని అభిప్రాయపడ్డారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడటానికి ఇది చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరతను ప్రస్తావిస్తూ, ఆర్థికంగా బలమైన దేశాలైన భారత్–చైనా కలిసి పనిచేయడం ఎంతో అవసరమని మోదీ నొక్కిచెప్పారు. ప్రపంచ ఆర్థిక క్రమానికి స్థిరత్వం తీసుకురావడంలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటనకు రావడం, ఇప్పుడు ప్రధాని మోదీ చైనాకు వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం

వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నీటి దోపిడీ

పులిచింతల నుంచి ఆవిరి నష్టాలపై తెలంగాణ అభ్యంతరాలు లేవనెత్తింది.

**ఆయకట్టు విస్తరణపై తీవ్ర అభ్యంతరం**

కేంద్ర ప్రభుత్వం జూలై 2022లో జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ తప్పుగా అన్వయించిందని తెలంగాణ ఆరోపించింది. గతంలో కృష్ణా జలవివాదాల ట్రిబ్యూనల్ నుంచి ఎలాంటి నీటి కేటాయింపులు లేకుండా మిగిలిన నీటిని మాత్రమే వినియోగించుకునే స్వేచ్ఛ ఎపికి ఉండేదని తెలంగాణ వాదించింది. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, హెచ్ఎన్ఎస్ఎస్, వెలిగొండ అవుట్‌లెట్స్ వంటి వివిధ డ్రా సిస్టమ్స్‌పై నిర్దిష్ట ఆంక్షలు విధించాలని, నియంత్రణ సంస్థకు అధికారాలు ఇవ్వాలని వైద్యనాథన్ కోరారు. అవార్డు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎలాంటి మళ్లింపులు జరగకుండా కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**గోదావరి మళ్లింపుతో ఆందోళనలు**

గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్లించడం ద్వారా కృష్ణా జలాల్లో ఎక్కువ వాటా కోసం కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయని వైద్యనాథన్ గుర్తుచేశారు. కృష్ణా బేసిన్‌లో నీటి కొరత ఎపి బేసిన్ అవతల వినియోగం కోసం అధిక కేటాయింపుల వల్ల ఏర్పడిందని వాదించారు. నాగార్జునసాగర్ ఎగువన 80 టీఎంసీల నీటిని పంపిణీ చేయడానికి 1978లో జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలోని బేసిన్ అవసరాలు తీరినందున, ఆంధ్రప్రదేశ్ బేసిన్ అవతల ప్రాజెక్టులకు అడిగిన 45 టీఎంసీలను కేటాయించకూడదని ట్రైబ్యునల్‌ను ఆయన కోరారు.

# ఐదేళ్లపాటు పరిహారం

నుంచి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని కూడా డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3,4 తేదీలలో కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన,అన్ని రాష్ట్రాల మంత్రులతో కూడిన జిఎస్టీ కౌన్సిల్ ముందు ఈ రాష్ట్రాలు తమ ప్రతిపాదనలను సమర్పించనున్నారు.

ప్రస్తుతం 5,12,18 , 24 శాతం - నాలుగు శ్లాబ్ ల వ్యవస్థను, జిఎస్టీని 5,18 శాతం లతో కూడిన రెండు అంచెల వ్యవస్థగా మార్చాలని, అదనంగా పరిహార సెస్సును విధించాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించింది.

కేంద్రం ప్రతిపాదన ప్రకారం, వస్తువులు సేవలను, వాటి నాణ్యత, ప్రమాణాలను బట్టి 5, 18 శాతం పన్ను విధిస్తారు. 40 శాతం స్లాబ్ ను కూడా కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఈ స్లాబ్ కింద కొన్ని ఎంపిక చేసిన ప్రత్యేక ఉత్పత్తులు, అల్ట్రా- లగ్జరీ వస్తువులను చేర్చాలని నిర్ణయించారు. అయితే, ఈ రేటు కారణంగా వచ్చే ఆదాయ నష్టాన్ని కేంద్రం అంచనా వేయలేదు.

8 రాష్ట్రాల సమావేశం తర్వాత కర్ణాటక ఆర్థిక మంత్రి కృష్ణ బైరే గౌడ విలేకరులతో మాట్లాడారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత వస్తువులు, సేవల పన్ను(జిఎస్టీ) ఆదాయంలో 15- 20 శాతం నష్టపోతున్నదని అంచనా వేస్తున్నారని తెలిపారు.

రేటు తగ్గింపు తర్వాత పన్ను ఆదాయం వృద్ధి పెరుగుతుందనే వాదనను ఆయన తిరస్కరించారు. 20 శాతం జిఎస్టీ ఆదాయం నష్టం వల్ల దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి తీవ్రంగా అస్థిరం పాలవుతుందని బైరే గౌడ అన్నారు.

ఈ సంస్కరణల వల్ల రాష్ట్రాలకు కలిగే నష్టాన్ని భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు కనీసం ఐదు సంవత్సరాలు పరిహారం చెల్లించాలని ఆదాయాలు స్థిరీకరణ జరిగేవరకూ పరిహారం పొడిగించాలని కూడా కర్ణాటక మంత్రి వివరించారు.

# ఇదా.. ప్రజాపాలన?

విమర్శించారు. వర్షబీభత్సంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు.' కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

**ఆటలు పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయి**

కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

# 'రామసేతు'పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

'రామసేతు'ను జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని కోరుతూ ఇదివరలో కేంద్ర మాజీ మంత్రి సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణచేపట్టింది. దీనిపై స్పందన తెలుపమని కోరతూ కేంద్రానికి నోటీసులు జారీచేసింది. రామసేతుకు సకాలంలో జాతీయ స్మారక హోదానివ్వాలని, జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్కియాలసికల్ సర్వే ఆఫ్ ఇండియాతో సర్వే చేయించాలని గతంలో సుబ్రమణ్యస్వామి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా విచారణ చేపట్టారు. కాగా సుబ్రమణ్య స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా మఖిజా వాదలను వినిపించారు.రామసేతు ప్రదేశం పలువురి నమ్మకాలతో ముడిపడి ఉందని, మరోవైపు 'సేతు సముద్రం షిప్ ఛానెల్ ప్రాజెక్ట్' కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంపిక చేసుకోవాలని, తద్వారా రామసేతుకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందని సుబ్రమణ్య స్వామి మరో పిటిషన్ కూడా వేశారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. రామసేతు స్మారక చిహ్నమా, కాదా? అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్ల తరబడి నాన్చుతోందని ఆయన తన పిటిషన్‌లో ఆక్షేపించారు. కాగా నాటి ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# డ్రగ్స్ మాఫియా కార్పొరేట్ కాలేజీ విద్యార్థులే టార్గెట్

డ్రగ్స్ మాఫియా కార్పొరేట్ కాలేజీలను టార్గెట్‌గా చేసుకుని విక్రయాలు చేస్తున్నారు. ఈగల్ పోలీసులు వరుసగా దాడులు కార్పొరేట్ కాలేజీలు, ప్రఖ్యాత యూనివర్సిటీల్లో తనిఖీలు చేస్తుండడంతో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేరుమోసిన కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు బయటపడింది. ఈగల్ పోలీసులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు. తనిఖీల్లో పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన విద్యార్థులు డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేస్తుపట్టుబడ్డారు.

ఈగల్ పోలీసులు మహీంద్రా యూనివర్సిటీపై దృష్టి పెట్టడంతో డ్రగ్స్, గంజాయి తీసుకుంటున్న 50మంది విద్యార్థులు పట్టుబడ్డారు. వీరికి పరీక్షలు నిర్వహించేందుకు ఈగల్ పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇది వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ రావడంతో అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు, ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్ నుంచి ఆన్‌లైన్‌లో డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారు. నిందితుడు విద్యార్థులకు ఎండిఎంఎ డ్రగ్స్ కొరియర్ ద్వారా పంపిస్తున్నాడు.డ్రగ్స్ తీసుకుంటున్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. విద్యార్థులు డ్రగ్స్‌తో పట్టుబడడంతో ఒక్కసారిగా సంచలనంగా మారింది, విద్యార్థులు చదువు కోవడానికి వచ్చి మత్తుమందులకు బానిసలుగా మారుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే కాకుండా గురునానక్ ఇంజనీరింగ్ కాలేజి, చైతన్య భారతి ఇంజనీరింగ్ కాలేజీ తదితర కాలేజీల విద్యార్థులు డ్రగ్స్ వాడుతు న్నారని, వారిపై నిఘా పెట్టామని ఈగల్ పోలీసులు హెచ్చరించారు.

మరిన్ని కాలేజీల్లో దాడులు చేసేందుకు ఈగల్ పోలీసులు సిద్ధమవుతున్నారు. ప్రముఖ కాలేజీలు కావడంతో స్థితిమంతుల పిల్లలు ఇక్కడ చదువుకుంటున్నారు. వారు కాలేజీకి వెళ్లడంతో పాటు డ్రగ్స్ బారినపడుతున్నారు. ఈ కాలేజీల్లో యాజమాన్యాలు విద్యార్థులను గాలికి వదిలేయడం వల్లే డ్రగ్స్‌కు అడ్డామారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కువగా కాలేజీ హాస్టళ్లలో ఉంటున్న వారిపై ఎలాంటి నిఘా లేదని, విద్యార్థుల రూములు తనిఖీలు చేయడం లేదనిపోలీసులు ఆరోపించారు. దీంతో హాస్టళ్లలో విద్యార్థులు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసి తీసుకుని వచ్చి హాస్టల్ రూముల్లోనే వినియోగిస్తున్నారు. విద్యార్థుల డ్రగ్స్ వినియోగంపై పోలీసులు మరింత దృష్టి సారించి అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రధాని మోడి హయాంలో ఆర్థిక విప్లవం: కిషన్ రెడ్డి



ప్రధాని నరేంద్ర మోడి హయాంలో దేశంలో ఆర్థిక విప్లవం వచ్చిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. 11 సంవత్సరాల్లో 278 రెట్లు పెరిగిన బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు, బ్యాంకు అకౌంట్లు అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 56 కోట్ల జన్‌ధన్ ఖాతాల్లో రూ. 2.68 లక్షల కోట్ల నగదు జమ అయినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల జనధన్ అకౌంట్లలో రూ.5.-055.35 కోట్లు జమ చేసినట్లు ఆయన వివరించారు. సామాన్యులకు బ్యాంకు సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలకు, యువతకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించే లక్షంతో ప్రధాని మోడి తీసుకుని వచ్చిన జన్‌ధన్ పథకం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఆయన వివరించారు. దేశంలోని అనేక మంది బడుగు, బలహీన, పేద ప్రజలకు బ్యాంకు ఖాతాలు కూడా ఉండేవి కాదని ఆయన తెలిపారు. దీంతో ప్రధాని నరేంద్ర మోడి 2014 సంవత్సరం ఆగస్టు 28న జన్‌ధన్ పథకాన్ని తీసుకుని వచ్చారని ఆయన వివరించారు. 2014 సంవత్సరానికి ముందు దేశవ్యాప్తంగా మొత్తం 3.35 బేసిక్ సేవింగ్స్ అకౌంట్లు మాత్రమే ఉండగా, వాటిలో ఖాతాదారులు జమ చేసుకున్న మొత్తం రూ. 960 కోట్లు మాత్రమేనని ఆయన తెలిపారు. నరేంద్ర మోడి ప్రధాని అయిన తర్వాత ప్రజలందరినీ బ్యాంకింగ్ వ్యవస్థలోకి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థలోకి తీసుకొచ్చేందుకు సంస్కరణలు తీసుకుని వచ్చినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## రూపాయి రికార్డు స్థాయి పతనం




న్యూఢిల్లీ : అమెరికా సుంకాల ప్రభావంతో భారత కరెన్సీ రూపాయి మొదటిసారిగా ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 88 రూపాయలకు పడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్ సమయంలో రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే దాదాపు 64 పైసలు తగ్గి, ఇప్పటివరకు కనిష్ట స్థాయి అయిన రూ.88.29కి చేరుకుంది. అయితే మధ్యాహ్నం 2:10 గంటలకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డాలర్లను విక్రయించి రూపాయికి కొంత మద్దతు ఇచ్చింది. అది దాదాపు 88.12 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. భారతదేశంపై అమెరికా సుంకం విధించడం వల్లే రూపాయిలో ఈ పతనం జరిగిందని నిపుణులు అంటున్నారు. ఫిబ్రవరి ప్రారంభంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.95కి చేరుకుంది.2025లో ఇప్పటివరకు రూపాయి విలువ 3 శాతం బలహీనపడి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా మారింది. శుక్రవారం చైనా యువాన్‌తో పోలిస్తే ఇది రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడం వల్ల ఇండియా ఆర్థిక వృద్ధికి, విదేశీ వాణిజ్యానికి హాని కలిగిస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ వారం అమెరికా భారతీయ వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీని కారణంగా భారతదేశం మొత్తం 50 శాతం సుంకాన్ని ఎదుర్కొంటోంది.

## ఐఎఎస్ శ్రీలక్ష్మికి 'సుప్రీం'లో భారీ ఊరట



ఎపి ఐఎఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. గతంలో ఓబులాపురం మైనింగ్ కేసులో ఆమెను నిందితురాలిగా తొలగిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. వీటిపై సిబిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆమెను నిందితురాలిగా కొన సాగించేందుకు తగిన ఆధా రాలు ఉన్నాయని పేర్కొంది. దీంతో సుప్రీంకోర్టు ఈ కేసును మరోసారి విచారించాలని తెలంగాణ హైకోర్టుకు పంపిం ది. దీనిపై తాజాగా తెలం గాణ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఓబులాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ శ్రీలక్ష్మిని తిరిగి నిందితురాలిగా చేరుస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని తిరిగి శ్రీలక్ష్మి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శ్రీలక్ష్మి పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆమెకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇస్తూ సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు కూడా పంపింది.

శ్రీలక్ష్మిని ఒఎంసి కేసులో నిందితురాలిగా చేరుస్తూ తాజాగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.దీనిపై జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తన విషయంలో తెలంగాణ హైకోర్టు గతంలో ఓ తీర్పు ఇచ్చి ఇప్పుడు సిబిఐ అభ్యంతరాల తో తీర్పును మార్చి ఇవ్వడాన్ని శ్రీలక్ష్మి సవాల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రస్తుతానికి ఒఎంసి కేసులో ఆమెను నిందితురాలి గా కొనసాగించకుం డా తాత్కాలిక స్టే ఇచ్చింది. ఇదే కేసులో గతంలో తెలంగాణ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. అలాగే ఇతర నిందితుల కు కూడా ఊరట కల్పించారు. కానీ ఐఎఎస్ శ్రీలక్ష్మికి మాత్రం తెలంగాణ హైకోర్టులో దక్కిన ఊరట అతి కొద్ది కాలం లోనే ఆవిరైంది. దీంతో ఆమె ఇప్పుడు సుప్రీంకోర్టు ఈ కేసులో ఇచ్చే తుది తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఆమె పదవీకాలం వచ్చే ఏడాది తో పూర్తి కానుంది. దీంతో రిటైర్మెంట్ లోపు ఈ కేసు నుంచి బయటపడేందుకు శ్రీలక్ష్మి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆర్‌బిఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేను ప్రభుత్వం నియమించింది. ఆయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కె.వి.సుబ్రమణ్యన్ స్థానంలో ఉర్జిత్ నియమితులవగా, ఆరు నెలల సమయం (మూడేళ్ల కాలం) ముందుగానే ప్రభుత్వం ఆయను తొలగించి ఈ నిర్ణయం తీసుకుంది. 2016 నుంచి 2018 వరకు ఆర్‌బిఐ 24వ గవర్నర్‌గా పనిచేసిన పటేల్, భారతదేశ ద్రవ్యోల్బణ లక్ష్య విధాన రూపశిల్పిగా గుర్తింపు పొందారు. ఈ నూతన బాధ్యతల్లో భాగంగా, పటేల్ ఐఎంఎఫ్ బోర్డులో భారతదేశం, ఇతర అనుబంధ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. సభ్య దేశాల ఆర్థిక విధానాలను సమీక్షించడం, ప్రపంచ ఆర్థిక స్థిరత్వంపై చర్చించడం, దేశాలకు ఆర్థిక సహాయాన్ని ఆమోదించడం వంటి కీలక కార్యకలాపాలను ఆయన పర్యవేక్షిస్తారు. పటేల్‌కు గతంలోనూ ఐఎంఎఫ్‌లో పనిచేసిన అనుభవం ఉంది. 190 దేశాల సభ్యత్వంతో వాషింగ్టన్ డి.సి. కేంద్రంగా పనిచేసే ఐఎంఎఫ్, ప్రపంచ ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

సత్యమేవ జయతే



## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



సత్యమేవ జయతే/హత్నూర: అమ్మమ్మ మందలించడంతో క్షణికావేశంలో ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొన్యాల గ్రామంలో శుక్రవారం జరిగింది. హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పుల్కల్ మండలం ఎస్ ఇటిక్యాల కు చెందిన మల్లేశంకు కూతురు, ఇద్దరు కొడుకులు ఉండగా కూతురు మిన్పురి అలియాస్ వడ్డేపల్లి అనూష(16) అమ్మమ్మ బాలమ్మ వద్ద కొన్యాల గ్రామంలో ఉంటూ గుండ్ల మాచనూర్ మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకుంటుంది. టిఫిన్ తీసుకెళ్లకుండా కళాశాలకు వెళ్తే తన తండ్రికి చెప్తానని మనుమరాలిని అమ్మమ్మ మందలించడంతో ఎవరు లేని సమయంలో క్షణికావేశంలో ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

### క్రైమ్ , డైరీస్ న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

### డి.ఎస్.పి. శ్రీ బంటు రాములు సార్ ఆహ్వానం మేరకు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు,



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ మిత్రులు. సిఐడి.డి.ఎస్.పి శ్రీ రాములు సార్ ఆహ్వానం మేరకు భేరి న్యూస్ ఛానల్ అధినేత తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, కడుమూర్ అద్వకేట్ ఆనందం మిత్రబృందం. జై భీమ్ ఛానల్ అధినేత డాక్టర్ శివ, ఈ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఐడి పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేసిన పోలీస్ ఆఫీసర్స్ ఎస్పీ ,డి ఎస్ పి లు మిలిటరీలో పనిచేసిన పెద్దలు రాజకీయ నాయకులు మరియు ఉద్యమ నాయకులు సామాజిక స్పృహ గల మేధావులు అన్యాయాన్ని ఎదుర్కొని పోరాటం చేసిన ఎంతోమంది పెద్దలు పాల్గొని బంటు క్రైమ్ డైరీస్ ఛానల్ కు పూర్తి మద్దతు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ తగిన సమాచారం ఎప్పటికప్పుడు మేము కూడా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బంటు క్రైమ్ డైరీ కార్యక్రమం శ్రీబంటు రాములన్న చైర్మన్
గారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ సమావేశానికి పెద్దలు మేధావులు అనేకమంది తమచానల్
లను నడిపిన సూచనలను, ఆల్ ది బెస్ట్ సక్సెస్ కావాలని ప్రజలకు మేలు జరిగేది గా ఉండాలని సామాజిక న్యాయం గుర్తుపెట్టుకుని పేద ప్రజలకు మేలు జరగాలని చెప్పడం జరిగింది. అద్వకేట్ ఆనందం గారు వికారాబాద్ జిల్లా నుండి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తూ బంటు క్రైమ్ డైరీస్ కు అందరూ మద్దతు తెలియజేయాలని అన్యాయం జరిగిన వాళ్లకు మద్దతుగా నిలబడాలని మహిళా యువతకు సలహా సూచకంగా ఉండాలని సలహా సూచనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బంటు క్రైమ్స్ డైరీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సక్సెస్ కావాలని మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి జరిగిన అన్యాయాలు మరియు దౌర్జన్యాలకు న్యాయం జరిగే విధంగా బంటు ఛానల్ పనిచేయాలని కోరడం జరిగింది పల్లె నుండి హైదరాబాద్ పట్టణం వరకు బంటు క్రైమ్ డైరీస్ ఛానల్ కు
ప్రజలు తమ యొక్క మద్దతు తెలిపాలని మామూలు చదువు లేని వ్యక్తుల నుండి మేధావులు అందరు కూడా మద్దతు తెలియజేయాలని సామాజిక న్యాయమే గొప్పగా భావించాలని పేదలందరికీ కూడా రాజకీయ ఆర్థిక విద్య వైద్యం, అన్నింటి లో న్యాయం జరిగే విధంగా పోరాటం చేసే క్రమంలో నా ఛానల్ అయి నా బేరి ఛానల్
పూర్తి మద్దతుగా ఉంటుందని ఎప్పటికప్పుడు సమాచారం పరస్పరంగా మనం ఇచ్చుకుందామని తెలియజేస్తూ నా మద్దతు ఉంటుందని ఛానల్ కు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ బంటు రాములు గారు సామాజిక సేవ ప్రజలకు కష్టాల్లో ఉన్న వారికి ఆదుకునే వ్యక్తి అని తన సొంత ఊరిలో సొంత డబ్బుతో టీచర్లను కూడా పెట్టి పాఠశాల పేద విద్యార్థులకు అభివృద్ధి పథంలో నడిచే విధంగా సాహయం చేయడం నాకు సంతోషం కలిగించింది. విద్య ద్వారా అందరికీ న్యాయం జరగాలని కోరుతూ మరొక్కసారి బంటురాములన్న గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలింగనము చేసుకోవడం జరిగింది. బంటు రాములు గారు తన చైర్మన్ ప్రసంగంలో పెద్దలు మీరందరూ ఇచ్చిన సూచనల మేరకు క్రైమ్ డిఎస్పీగా పనిచేసిన అనుభవంతో సిఐడి విభాగంలో ఉన్నాను కాబట్టి పేదలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరిగే విధంగా నేను పనిచేస్తానని గంటాపతంగా ప్రజలకు తెలియజేసుకుంటూ మీ అందరి మద్దతు కూడా నాకు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఇక్కడికి పెద్దలు మేధావులు అందరికీవచ్చిన ప్రతి ఒక్కరికి నా ఆహ్వానం మేరకు వచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగించారు. బంటు క్రైమ్ డైరీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దలు బిక్షమయ్య గారు వరంగల్ నుండి వచ్చిన అంబేద్కర్ ఛానల్ చైర్మన్ సిఐడి ఆఫీసర్స్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ఎస్బిఐ అనేకమంది బిక్షమయ్య గారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ చంద్రశేఖర్ యాదవ్ అద్వకేట్ ఆనందం లింగం అభిమానులు పోలీస్ డిపార్ట్మెంట్ పెద్ద ఆఫీసర్స్ అందరు పాల్గొని ప్రారంభోత్సవాన్ని సుభిక్షంగా ముగించడం జరిగింది. ఆఖరిగా డీఎస్పీ రాములు గారు మోమెంటులతో శాలువాలతో హాజరైన అందరికీ సన్మానం చేసి పంపించడం జరిగింది.

### కొట్నాక భీం రావు గారి 23వ వర్ధంతి: ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

### - హాజరైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్,ఆర్ఎస్పి, పలు అధికారులు,పలు గిరిజన సంఘాల పెద్దలు

సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ఆసిఫాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి గిరిజన శాఖ మాజీ మంత్రి కీర్తిశేషులు శ్రీ కొట్నాక భీం రావు గారి 23వ వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఆసిఫాబాద్ లోని కొట్నాక భీం రావు పిల్లల పార్క్ లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు, మర్సుకోల సరస్వతి గారు, కుటుంబ సభ్యులతో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.

ముందుగా జెండా పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కొట్నాక భీం రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే గారు, జిల్లా ఎస్పీకాంతి లాల్ పాటిల్ గారు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి గారు, ప్రవీణ్ కుమార్ గారు, రమాదేవి,పలు అధికారులు, రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ ఈశ్వరి బాయి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ లైబ్రరీ చైర్మన్ కనక యాదవ రావు, రాష్ట్ర గిరిజన సంఘాల నాయకులు అర్జు మాస్టర్,గారు,తుడుం దెబ్బ వ్యవస్థాపకులు బుర్సి పోచయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున కొట్నాక భీం రావు గారికి నివాళులు అర్పించారు.

– ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు మాట్లాడుతూ,

గిరిజన సంక్షేమం కోసం శ్రీ కొట్నాక భీం రావు గారు చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ జిల్లా మండల ప్రజలు, అన్ని గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒలంపిక్స్ ఆలోచనలు తర్వాత చేయొచ్చు ముందు అన్నదాతలకు సరిపడా యూరియా అందించండి:

### వికారాబాద్ జిల్లా లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న రైతు లను పట్టించుకోవడం లేదు... రైతులతో కలిసి సచివాలయం ముట్టడి చేస్తాం.. వికారాబాద్ జిల్లా దారూర్ లో ధర్నా లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.. హెచ్చరిక.....





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...
శుక్రవారం దారూర్ మండల కేంద్రంలోని పి ఏ సి ఎస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి బారులు తీరిన రైతులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
లైన్లో వేచి ఉన్న రైతులు ముఖ్యంగా మహిళలతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న అవస్థలు కనుక్కున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ..
రాష్ట్రంలో, వికారాబాద్ జిల్లా లోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉంది.
మహిళలు మరియు వృద్ధులు తిండి తిప్పలు లేక లైన్లో వేచి ఉండి స్పృహ తప్పి పడిపోయే పరిస్థితిని ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది.
ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు సంబర పడ్డ ప్రజలు ఇలాంటి దౌర్భాగ్య రోజులు తీసుకొస్తాడని ఊహించలేదు.
ఎన్నికల్లో గెలిచాక ప్రజలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి మరియు గౌరవ స్పీకర్ .
యూరియా కోసం రైతులు ఎన్ని విన్నపాలు చేసిన, బి ఆర్ ఎస్ పార్టీ ఎన్ని ధర్నాలు మరియు రాస్తారోకలు నిర్వహించిన.. సీఎం కనీసం రైతుల పక్షాన ఆలోచించే ప్రయత్నం కూడా చేయడంలేదు.
గెలిచాక వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామని గొప్పలు చెప్పిన సీఎం గారు... కెసిఆర్ ఇచ్చిన పెన్షన్ ని కూడా ఎగ్గొట్టారు.
అయ్యా సీఎం ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ మీకు అందడం లేదా..?అందులో ప్రజలు ముఖ్యంగా రైతులు పడుతున్న కష్టాల గురించి లేదా..? లేదంటే కావాలనే రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారా...
ఇప్పుడున్న దుర్భార పరిస్థితులను చూడలేక గత 10 సంవత్సరాల కెసిఆర్ గారి పాలనను తలుచుకొని, మార్పు కోసం మీకు ఓటు వేసిన పాపానికి ప్రజలు బాధపడుతున్నారు.
అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించిన అధికారులను అప్రమత్తం చేయలేని మీరు ముగ్గురు వ్యక్తుల ప్రాణాలు బలితీసుకున్నారు.
50 కిలోమీటర్ల పరిధిలో తిరగడానికి సీఎం మరియు మంత్రులు పోటీపడి మరీ హెలికాప్టర్లను వాడుతున్నారు.
అదే ప్రజలు వరదల్లో చిక్కుకుని కష్టాల్లో ఉన్నప్పుడు హెలికాప్టర్ సేవలను అందించలేరా..?



అయ్యా సీఎం .. ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు.
ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉన్న మీరు, కోర్టు మొట్టికాయ వేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తున్నారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.
సినీ నిర్మాతలతో చర్చలు సరే.. మరి రైతుల కష్టాల గురించి రైతులతో చర్చలు ఎందుకు జరపలేకపోతున్నారు.? రైతులన్నా వారి కష్టాలన్నా మీకు, మీ ప్రభుత్వానికి అంత చిన్న చూపా..?
ఒలంపిక్స్ నిర్వహించాలన్న ఆలోచనలను తర్వాత చేయొచ్చు, ముందు కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోండి..ఎవరు అడగని మూసి సుందరీకరణకు లక్షల కోట్లు కేటాయించిన మీరు అన్నదాతల అత్యవసరాలకు డబ్బు కేటాయించలేకపోతున్నారా..?
రైతులను గోస పెట్టిన ఎవరూ బాగుపడలేరు.
ఇప్పటికైనా రైతుల సమస్యల పైన దృష్టి సారించండి.
అయ్యా గౌరవ స్పీకర్ గారు మీకు ఓట్లు వేసి గెలిపించిన వికారాబాద్ ప్రజల గురించి, ముఖ్యంగా రైతుల కష్టాల గురించి ఆలోచించండి, వికారాబాద్ లో యూరియా కోసం తిప్పలు పడుతున్న రైతులను కలవండి. మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మీరు హైదరాబాద్ లో ఉండడం సమంజసం కాదు.
మీరు ప్రజల కష్టాలను పట్టించుకోకపోతే.. మిమ్మల్ని గెలిపించిన ప్రజలే తిరిగి మిమ్మల్ని ఇంటికి పంపిస్తారు.అన్ని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం లో దారూర్ మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రేపట్నుంచి అసెంబ్లీ సమావేశాలు.. భద్రతా ఏర్పాట్లపై సమీక్ష..!!



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రేపటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేటివ్ సెక్రటరీ - డా. వి. నరసింహా చార్యులు ముందస్తు సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రెటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా అండ్ ఆర్డర్)- విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి కూడా హాజరయ్యారు.
ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రేపటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలి. శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని గౌరవ సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలి. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని స్పీకర్ పేర్కొన్నారు.
కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి. పెండింగ్ లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలి అని సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.
చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతాం. సభా నిర్వాహకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.

# విద్యాభివృద్ధికి యెన్నం చేస్తున్న కృషి అభినందనీయం

### రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు

### - డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ చాలా బాగుంది

### - నల్లగొండ జిల్లా విద్యార్థులకు అందిస్తాం

### - విద్యార్థుల భవిష్యత్తు కు భరోసా కల్పిస్తాం

### - పదవ తరగతి వార్షిక ఫలితాలు 100 శాతం సాధించే విధంగా కృషి



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మహబూబ్ నగర్ నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు. శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గం లో పదవతరగతి విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ వాటి వినియోగించడం వలన కలిగే ఫలితాలు, వినియోగించే విధానాలు తదితర అంశాలపై మంత్రిగారికి సుదీర్ఘంగా వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గత రెండు సంవత్సరాలలో వచ్చిన పదవ తరగతి ఫలితాల పెరుగుదల మార్పులు గురించి మంత్రిగారికి ఎమ్మెల్యే గారు వివరించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కేవలం 60 నుంచి 65 శాతం పాస్ పర్సెంటేజ్ ఉండేదని, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను విద్యార్థులు వినియోగించడం చేత మొదటి సంవత్సరం 21% మేరకు ఫలితాలు అధికంగా వచ్చాయని, రెండో సంవత్సరం మరింత పెరిగి 92% వరకు పాస్ పర్సెంటేజ్ చేరిందని, ఈ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రిగారికి తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోర్డుల వినియోగం పైన నిపుణుల చేత ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతినిత్యం ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు డిజిటల్ బోర్డులను ఉపయోగించే విధంగా కార్యక్రమాలు చేస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నామని మంత్రి గారికి ఎమ్మెల్యే గారు వివరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ తో పాటు డిజిటల్ బోర్డు లో వినియోగించే డిజిటల్ స్టడీ మెటీరియల్స్ తన జిల్లా లోని విద్యార్థులకు కూడా అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న పదవ తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు పెంచేందుకు ప్రభుత్వ నిధులు కేటాయించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని అన్ని నియోజకవర్గాల్లో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడానికి తాను కృషి చేస్తానని ఆమె తెలిపారు.

సత్యమేవ జయతే



## భారీ వర్షాలు కురుస్తున్న వేళ కూడా వెనుదిరగకుండా ప్రజలతో పాటు నిలబడి వారి బాధలు పంచుకున్న కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు.




సత్యమేవ జయతే - కామారెడ్డి కామారెడ్డి : వర్షాలు మొదలైనప్పటి నుండి కామారెడ్డి జిల్లాకు చేరుకునే వరకు ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, వర్షాల పరిస్థితిని నిశితంగా సమీక్షించిన సీతక్క, ప్రజల ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ప్రత్యేక సూచనలు చేశారు. అధికారులను అప్రమత్తంగా ఉండమని ఆదేశించి, తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

వర్షం ఆగకపోయినా, జోరు వానలోనే వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. రోజంతా వర్షంలో తడుస్తూ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి సీతక్క బాధితుల సమస్యలు విన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయం అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సహాయం పై తగు సూచనలు చేశారు.

నిన్న సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అన్ని విభాగాల అధిపతులతో విస్తృత సమీక్ష నిర్వహించి, వరద నియంత్రణ చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. బాధితులకు తక్షణ సాయాన్ని అందించడంలో అన్ని విభాగాలు సమన్వయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలు అధైర్యపడకూడదు%ౌ% ప్రభుత్వం అండగా ఉంటుందనీ ధైర్యం నింపిన సీతక్క పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

భారీ వర్షాన్ని లెక్కచేయకుండా.. బాధితులకు బాసటగా నిలిచి, మనోధైర్యం కల్పించిన సీతక్క శభాష్ అని ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

కామారెడ్డి పర్యటన ముగించుకున్న మంత్రి సీతక్క శుక్రవారం రోజు ములుగు జిల్లాలో పర్యటించి వరద ప్రభావిత గ్రామాలను సందర్శించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొననున్నారు.

### ఉగ్రరూపం దాల్చిన మూసీ.. నగరంలో పలుచోట్ల రాకపోకలు బంద్..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది.

జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు. కాగా, మూసారాంబాగ్ బ్రిడ్జిపై కూడా.. మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిని క్లోజ్ చేశారు. వరద ధాటికి బ్రిడ్జ్ పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయినట్లు అధికారులు తెలుపుతున్నారు. అంబర్పేట్, దిల్‌షుక్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..

### రోజా అవినీతి ఆటపై రిపోర్టు ఏమైంది?

సత్యమేవ జయతే - అమరావతి అమరావతి : ఆడుదాం.. ఆంధ్రాపై విజిలెన్స్ రిపోర్టు వచ్చేసిందని ఇక ఆట ప్రారంభమవుతుందని టీడీపీ వర్గాలు బయటకు లీక్ ఇచ్చి రెండు, మూడు వారాలు దాటిపోతోంది. కానీ ఇప్పటి వరకూ ముందడుగు పడలేదు. విజిలెన్స్ రిపోర్టు డీజీపీకి పంపిస్తారని.. దాన్ని ఆయన ప్రభుత్వానికి పంపి తదుపరి చర్యలపై డైరక్షన్స్ పొందుతారని చెప్పుకున్నారు. కానీ ఆ విజిలెన్స్ రిపోర్టు ఎక్కడి వరకూ వచ్చిందో ఎవరికీ తెలియడం లేదు. ముందడుగు పడటం లేదు.

ఆడుదాం ఆంధ్రా పేరుతో అన్ని జిల్లాలలో రూ. 110 కోట్లుపైగా ఖర్చుపెట్టారు. అందులో జరిగిన వింతలు, విశేషాల గురించి చెప్పాల్సిన పని లేదు. రోజా డాన్సులు వేయడానికే ఆ ప్రోగ్రాం పెట్టినట్లుగా సాగిపోయింది. ఎక్కడికి వెళ్లినా నృత్యాలు కామన్. అదే సమయంలో.. ఆ ఆటల్లో పాల్గొన్నది కూడా వైసీపీ కార్యకర్తలే. క్రీడాభివృద్ధి కోసం వినియోగించాల్సిన నిధులను నాసిరకం క్రీడా సామాగ్రి కొని.. వైసీపీ కార్యకర్తలను విజేతలుగా ప్రకటించి డబ్బులన్నీ కాజేశారన్న ఆరోపణలు బలంగా వచ్చాయి.

ప్రభుత్వం మారిన తర్వాత అవకతవకలను గుర్తించడంతో%ౌ% శాప్ చైర్మన్ రవి నాయుడు ఫిర్యాదు చేశారు. దీనిపై విజిలెన్స్ విచారణ పూర్తి చేసింది. జిల్లాల వారీగా పూర్తిగా విచారణ జరిపింది. ఎక్కడెక్కడ ఎంత నొక్కేశారు. ఎవరి జేబుల్లోకి వెళ్లాయి. .. అన్నది కూడా తేల్చారు. మొత్తం రిపోర్టులో ఉంది. చర్యలు తీసుకోవాల్సింది మాత్రమే మిగిలి ఉంది. అయినా ముందుకు సాగడం లేదు. సరైన సమయం కోసం చూస్తున్నారేమో కానీ.. ఎప్పుడో ఓ సారి ఆట మొదలవడం ఖాయమని చెబుతున్నారు. అది ఎప్పుడన్నది తేలాల్సి ఉంది.

### ఆరు నెలలు సెలవులో స్మితా సబర్వాల్..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ లాంగ్ లీవ్ పెట్టారు. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ వరకు సెలవులు తీసుకున్నారు. కాగా స్మితా సబర్వాల్ స్థానంలో ఐఏఎస్ కాత్యా యనీ దేవికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి సందీప్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మేరకు స్మిత సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ షేర్ చేశారు.కొన్ని రోజులు గా చాలా నొప్పితో కూడిన అనారోగ్యంతో బాధపడు తున్నానని, ఆమె చెప్పుకొ చ్చారు. ఈ కారణంగానే స్మితా సబర్వాల్ ఆరు నెలల చైల్డ్ కేర్ లీవ్ తీసుకున్నారు. ఆమె అభ్యర్థన మేరకు ప్రభుత్వం లీవ్‌ను మంజూరు చేసింది. గత ప్రభుత్వంలో సీఎంఓ అడిషనల్ సెక్రటరీగా పని చేసిన స్మితా సబర్వాల్.. కాళేశ్వరం ప్రాజెక్టు సహా పలు కీలక అంశాల్లో ముఖ్యపాత్ర పోషించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో స్మితా సబర్వాల్ పై కూడా చర్యలకు సిఫార్సు చేసింది. కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చించబోతున్న నేపథ్యం లో ఆమె సెలవు తీసుకోవ డంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులపై మంత్రి సీతక్క సమీక్ష

**- 1291 ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు**

**- రూ.374 కోట్ల నష్టం వాటిలినట్లు నివేదించిన అధికారులు**

**- వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు**

సత్యమేవ జయతే - కామారెడ్డి కామారెడ్డి : భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్ రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

డా. దనసరి అనసూయ సీతక్క ఈ రోజు %జుచీజ% ఎన్. అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. రాష్ట్రవ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ. 352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణ కోసం రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు.




మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా.. వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించినట్ల, మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు %జుచీజ% ఎన్. అశోక్ తెలిపారు.

ఈ నేపథ్యంలో ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలనీ సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని..పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## సుగాలి ప్రీతి కేసు : న్యాయం చేసింది పవన్ %-% ఆయనపైనే విమర్శలా ?

సత్యమేవ జయతే - కర్నూలు

కర్నూలు : కర్నూలులో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్లో పదో తరగతి విద్యార్థిని సుగాలి ప్రీతి 2017లో ఆత్మహత్య చేసుకున్నారు. ఆమె తల్లిదండ్రులు ఆందోళన చేయడంతో అనుమానాస్పద కేసుగా మార్చారు. విచారణ చేశారు. ఆ పాప తల్లిదండ్రులు చెబుతున్నట్లుగా ఘోరం జరిగినట్లుగా ఆధారాలు లభించలేదు. కానీ ఆత్మహత్యకు కారణమైన స్కూల్ యజమానులపై కేసులు పెట్టి జైలుకు పంపారు. కానీ తమ పాపపై ఘోరం జరిగిందని ఆమె తల్లిదండ్రులు ఊరూవాడా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.

- అండగా నిలబడిన పవన్ కల్యాణ్

సుగాలి ప్రీతి తల్లి ఆవేదన చూసి పవన్ కల్యాణ్ అండగా నిలబడ్డారు. లక్షల మందితో కర్నూలు నడిబొడ్డుకు వెళ్లి బలంగా గళం వినిపించారు. ఈ కారణంగా ఆ కేసును సి.బి.ఐ.కి అప్పగిస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. కానీ విచారణ ముందుకు సాగలేదు. సీబీఐ తమ వద్ద వనరులు లేవన్న కారణంగా కేసును తీసుకోలేదు. సుగాలి ప్రీతి కుటుంబానికి చట్టప్రకారం వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాలు అందేలా చేయడంలో జనసేన అధినేత పాత్ర కీలకం. అయిదు ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చారు. ఆ భూమి మార్కెట్ విలువ దాదాపుగా రూ. పది కోట్లు. కల్లూరు దగ్గర 5 సెంట్ల ఇండ్ల స్థలం, సుగాలీ ప్రీతి తండ్రికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చారు. జనసేన పోరాటాల వల్లనే అవి జరిగాయి.

- సీఐడీ విచారణలో సరిపోలని డీఎన్ఏలు

ప్రభుత్వం మారగానే డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కల్యాణ్ సుగాలి ప్రీతి కేసుపై సీఐడీ ఛీఫ్ తో మాట్లాడి త్వరగా న్యాయం చేయాలని సూచించారు. డీజీపీ తో, హోంమంత్రి తో కూడా మాట్లాడారు. సీఐడీ విచారణ కూడా చేసింది. దర్యాప్తులో అన్ని పరిశీలించిన అనుమానితుల డీఎన్ఏలు సరిపోలడం లేదని సీఐడీ గుర్తించింది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే కేసు విచారణకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అయినా సుగాలి ప్రీతి కేసులో దోషులకు శిక్ష పడేందుకు పోలీసు శాఖ పని చేస్తోంది. ఇదంతా సుగాలి ప్రీతి తల్లికి తెలుసని జనసేన వర్గాలంటున్నాయి.

- రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారకూడదు !

సుగాలి ప్రీతీ తల్లి తమ కూతుర్ని ఖచ్చితంగా అత్యాచారం చేసి.. హత్యచేశారని వాదిస్తున్నారు. కానీ పోలీసుల దర్యాప్తులో భిన్నమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. అందుకే ఆ కేసులో ముందుకు వెళ్లలేకపోతున్నారు. ఆమె ఎందుకు అలా పదే పదే ఇలా రాజకీయ పరంగా విమర్శలు చేస్తున్నారో .. ఏ ఉద్దేశంతో చేస్తున్నారో జనసేన వర్గాలకూ అర్థం కావడం లేదు. అండగా నిలబడిన వారిపై నిందలు వేసి.. రాజకీయ ప్రత్యర్థులకు మేలు చేయవచ్చు కానీ.. అది మంచి పద్దతి కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీబీఐ కేసు తీసుకోకపోయినా.. సీఐడీతో విచారణ చేయిస్తున్నందుకా ఈ రాళ్ల దెబ్బలని పవన్ కూడా ఆవేదన చెందుతున్నారు.

## తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వర్షాలు?

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణలో వారం రోజుల నుండి వర్షాలు దంచి కొడుతున్నాయి. పలు జిల్లా ల్లో బుధ, గురువారాల్లో రికార్డు స్థాయిలో వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు వంకలు పొంగిప్రవహిస్తు న్నాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో కుండపోత వర్షం కారణంగా జనజీవనం స్తంభించింది.

అయితే, మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు గ్రేటర్ హైదరా బాద్ లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ లో వచ్చే మూడు రోజులు శని, ఆది, సోమవారం,భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రెండు రోజులుగా ఏకధా టిగా వర్షం కురుస్తుంది. గురువారం ఉదయం నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడగా.. మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది.

శుక్రవారం ఉదయం కూడా పలు ప్రాంతాల్లో వర్షం పడింది. అయితే, సోమవారం వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచిం చింది.బుధ, గురువారాల్లో కురిసిన వర్షాల కారణంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది.

అయితే, వర్షాల నేపథ్యం లో జీహెచ్ఎంసీ అధికారు లు అప్రమత్తం అయ్యారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి, డ్రైనేజీ, వరద ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుం టున్నట్లు అధికారులు తెలిపారు.

నగరంలోని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ కు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతోంది. క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా వాటర్ బోర్డు అధికారులు అప్రమత్తమ య్యారు. గేట్లను ఎత్తి మూసీలోకి నీటిని విడుదల చేస్తున్నారు.

ఉస్మాన్ సాగర్ గండిపేట, జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 1789.95 అడుగులకు చేరింది. జలాశయానికి గురువారం సాయంత్రానికి 900 క్యూసెక్కులు చేరుతుండ గా.. ఎనిమిది గేట్లు ఎత్తి 2704 క్యూసెక్కులను మూసీలోకి వదులుతు న్నారు.

## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు.పోర్టుల నుండి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇవాళ(శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు..

### బీహార్ ఓటర్ లిస్ట్ లో ఆఫ్ఘన్, బంగ్లా వాసుల పేర్లు.. 3 లక్షల మందికి ఈసీ నోటీసులు

అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీహార్ లో ఓటర్ జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం (ఈసీ) దృష్టిపెట్టింది. అక్రమంగా ఓటు హక్కు పొందిన వారి పేర్లను తొలగించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే (సర్)ను చేపట్టిన విషయం తెలిసిందే. బీజేపీ వ్యతిరేకులు, ప్రతిపక్షాల మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకే ఈ సర్వే చేపట్టిందంటూ రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. అయితే, ఓటర్ జాబితాలో పెద్దమొత్తంలో అనర్హుల పేర్లు చేరాయని ఈసీ వాదిస్తోంది. పొరుగు దేశాలకు చెందిన వ్యక్తులు కూడా బీహార్ లో అక్రమంగా ఓటు హక్కు పొందారని ఆరోపించింది.ఈ సర్వేలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపింది. మన దేశానికి పొరుగున ఉన్న నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్ లతో పాటు ఆఫ్ఘనిస్థాన్ వాసులు పలువురు ఓటు హక్కు పొందారని తేలినట్లు వెల్లడించింది. అనర్హులుగా గుర్తించిన సుమారు 3 లక్షల మంది ఓటర్లకు నోటీసులు పంపినట్లు తెలిపింది. వారి గుర్తింపు పత్రాలను పరిశీలించిన తర్వాత అర్హుల పేర్లను కొనసాగిస్తూ అనర్హుల పేర్లను తొలగిస్తామని, సవరించిన ఓటర్ జాబితాను సెప్టెంబర్ 30న విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

### జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా గొల్లపల్లిలో 35 లక్షల సిసి రోడ్ పనులకు శంకుస్థాపన

**- గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం %-% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

సత్యమేవ జయతే - జడ్చర్ల జడ్చర్ల : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ల పనులకు నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి వంటి ప్రాథమిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. గతంలో గొల్లపల్లి గ్రామానికి ఎప్పుడు నిధులు రాలేదని, ఇప్పుడే నేను 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి జడ్చర్ల నియోజవర్గానికి 35 సబ్ స్టేషన్ లు మంజూరు అయితే, నేను ఎమ్మెల్యే అయినాక నియోజకవర్గానికి 22 సబ్ స్టేషన్ లు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా 150 కోట్లకు పైగా రోడ్ల కోసం నిధులు తీసుకొచ్చానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యావ్యవస్థ అభివృద్ధి చేయుట కోసం ట్రిబుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం ను మంజూరు చేయించడం జరిగిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### కోట్ పల్లి వాగులో విషాదం.. దుఃఖ సముద్రం లో కుటుంబం..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లా కోట్ పల్లి వాగులో జరిగిన ఘటన విషాదకరంగా మారింది. 7వ తేదీన వాగులో పడిపోయిన చాకలి సంగమేశ్వర్ మృతదేహం కోసం రెండురోజులుగా గాలింపు కొనసాగింది. ధరూర్ సీఐ రఘురాములు పర్యవేక్షణలో, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్, కోటేపల్లి బోటింగ్ లైఫ్ గార్డ్స్ సహకారంతో గాలింపు కొనసాగింది. శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో, సంగమేశ్వర్ మృతదేహం వాగులో కొంత దూరంలో లభ్యమైంది. వెంటనే శవాన్ని వెలికితీసి మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎస్ ఐ శైలజ పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. రెండు రోజులుగా ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు...

## క్రీడాకారులు రాణించాలి. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ...



.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు.ముందుగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జెండా ఊపి క్రీడలను ఆరంభించారు. . కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి తాడుతో టగ్గాఫర్ క్రీడల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. తదనంతరం 100 మీటర్ల రన్నింగ్, క్యారమ్స్ చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డివైఎస్ఓ సత్తార్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డి డబ్ల్యూఓ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఆకార అధికారి నాగార్జున, ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డి బిసిడబ్ల్యూఓ మాధవ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ పీడి మొక్రం బాబా, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కూల్ డైరీ పంపిణీ చేసిన నారాయణఖేడ్ ADA నూతన్ కుమార్






సత్య మేవ జయతే మనూర్%వీూఖూూ% అతిమ్యాల్ పాఠశాల విద్యార్థులకు తన దాతృత్వ హృదయంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నారాయణఖేడ్ %ూణూ% నూతన్ కుమార్ గారు తన స్వంత ఖర్చుతో ఇచ్చిన 100 డైరీలను మండల విద్యాధికారి శ్రీ రాజశేఖర్ షెట్కార్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది .ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవ దృక్పథంతో డైరీలు అందించిన నారాయణఖేడ్ %ూణూ% నూతన్ కుమార్ గారిని అభినందిస్తూ ఎంఈఓ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో %ూణూ% నూతన్ కుమార్ గారు, ఎంఈఓ రాజశేఖర్ షెట్కార్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ రాథోడ్ గారు, ఉపాధ్యాయులు వెంకటరమణ , మహేష్ కుమార్ ,శివకుమార్, నవీన్ గార్లు , మరియు గ్రామ పెద్దలు రాజు గారు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని




సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ షీటీం ఏఎస్ఐ తులసి రామ్, ఉమేన్ కానిస్టేబుల్ చాంగు బాయి . సంగారెడ్డి ఎస్పీ పంకజ్ పరితోష్ ఆదేశానుసారం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణఖేడ్ లో బసవేశ్వర చౌక్ లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తే ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు అవుతాయని పేర్కొన్నారు. ఎవరైనా వేధిస్తే పోలీసులకు సంప్రదించాలని చెప్పారు. తప్పులు చేస్తే ఎలాంటి కేసులు నమోదు అవుతాయో తెలుసుకుని ముందుకు సాగాలని చెప్పారు. ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డయల్ 100 లను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ లో అనిల్ ఆదిత్య పాల్గొన్నారు.

## నానో యూరియాతో అధిక దిగుబడి.

## నానో యూరియా మొక్కలకు పోషకాలును అందించే ద్రవ పదార్థం..

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడిని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో నానో యూరియా జిల్లాలో 5431 అందుబాటులో లీటర్లు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఎకరాకు అర లీటర్ (లీటర్ నీటికి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియా) చొప్పున మిశ్రమం చేసి పంటల్లో పిచికారి చేయాలని కలెక్టర్ తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నానో యూరియా మొక్కలకు నత్రజని పోషకాలను నేరుగా అందిస్తుందని, ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని ఇది అధిక పంట దిగుబడికి దారితీస్తుందని ఆయన అన్నారు. నానో యూరియాలోని నానో- పరిమాణ కణాలు మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయని అలాగే వ్యర్థాలను తగ్గిస్తూ ప్రయోజనాలు పెంచుతాయని ఆయన తెలిపారు. నానో యూరియా వల్ల విలువైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అదేవిధంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని కలెక్టర్ తెలిపారు. గుళికల ఎరువులు వినియోగాన్ని తగ్గించడం ద్వారా రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందని ఆయన అన్నారు. నానో యూరియా అనేది మొక్కలకు నత్రజని పోషకాలు అందించే ద్రవ పదార్థ ఎరువులని, ఇది ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఉ త్పత్తి అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు..

# యూత్ ఫర్ హ్యుమానిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం.








సత్య మేవ జయతేబి. మనూర్ మనూర్ మండలంలోని రాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటపోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ " మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుకుంటామని తెలిపారు. దేశానికి వారు చేసిన సేవలను మరియు సాధించిన కీర్తిని గురించి వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యూత్ ఫర్ హ్యూమానిటీ వారికి ధన్యవాదాలు" తెలిపారు.

అనంతరం యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు మాట్లాడుతూ " జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యత తెలుపుతూ, విద్యార్థులకు ఆటలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా చేస్తాయని మరీ ముఖ్యంగా ఈ రోజు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇక ముందు కూడా మా యూత్ తరుపున కార్యక్రమాలు నిర్వహిస్తామని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండరి, రాజు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బండి శ్రీనివాస్, యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు హాశం, అమీర్, సలీమ్, అసద్, రెహ్మాన్, ఇర్ఫాన్, ఫర్హాన్, ఆదిల్, కైఫ్, జాకీర్, జహంగీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్నా నాయక్ లోంకతాండ కాంజిపూర్ తాండలకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### వివిధ మండలాల్లో వివిధ గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు చేపట్టలి

### పాలకులు మారిన ప్రజల సమస్యలు మారడం లేదు



సత్య మేవ జయతే నారాయణ ఖేడ్ వివిధ మండలల్లో వివిధ గ్రామాలు బస్తి బాట సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతి గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి యన్,రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల బస్తి బాట సర్వేలు చేయాలని నిర్ణయించడంతో సర్వేలు చేయడం జరిగింది సర్వేల మాదిరిగా వచ్చిన సమస్యలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సువర్ణ థియేటర్ రోడ్డులో నీళ్ళు ఎక్కువ ఆగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే సేవలాల్ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు మంగల్ పేట్ నుండి రాజీవ్ చౌక్ వరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించడంతో నాలుగుసార్లు కంకర వేస్తున్నారు తప్ప పర్మినెంట్ సొల్యూషన్ డాంబర్ లిక్విడ్ వెయ్యకుండా నామమాత్రం కంకర వేయడంతో చిన్నపాటి వర్షం పడి గుంతల మాయమవుతుంది అన్ని దీంతో సమస్య పరిష్కారం కావట్లేదని దీంతో నిధులు దుర్వినియోగం అవుతున్న పరిస్థితిని అన్నారు అలాగే మనూరు మండలం ఎల్గోయి అతి మేలా ఎంజి ఒక్కరెణి వెళ్లే రహదారి మరియు నాగలిగిద్ద మండలం ముక్టపూర్ నుండి నాలుగిద్ద మండలం వరకు అలాగే శిఖర ఖానా, కారం ముంగి, మొరిగి, వంతెన నిర్మించకపోవడం ఇతర తండాలకు సంబంధించి రవాణా రోడ్డు బాగా లేకపోవడంతో గ్రామాల నుండి మండలానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు సిర్గాపూర్ మండల కేంద్రంలో మరియు సంఘం చీమలపాడు గ్రామాల రోడ్లు



నల్ల వాగు వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అక్కడ ప్రజ ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉ ందన్నారు అలాగే కంగ్టి మండలం భీమ్రా విలేజ్ బ్రిద్య నిర్మాణ పనులు వేగవంతం చేయకపోవడంతో మండలానికి వచ్చే వివిధ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు బ్రిడ్జి అయ్యేవరకు మోరం కంకర వెయ్యాలని అధికారులకు సూచించారు దీంతోపాటు నాగల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండకు రోడ్డు లేక చదువుకోడానికి గ్రామస్తులు 79 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాగే సిర్గాపూర్ లొంక తండా కు బ్రిడ్జ్ సౌకర్యం లేక వాగుల వంకలో నుండి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందిపాండవాసులు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే నారాయణఖేడ్ మండలం కాంజిపూర్ తండా కు స్వతంత్రం వచ్చిన నాటి నుండి మట్టి వంతెన వేస్తున్నారు తప్ప బిడ్జి వేయకపోవడంతో భారీ వర్షాలకు వంతెన కొట్టుకపోవడం దీంతో తాండవాసులు మరియు షార్ట్ కట్ కల్వేర్ పిట్లం వెళ్లే ప్రధాన రహదారి అయినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదని అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల లో కొన్ని గ్రామాలకు అసౌకర్యంతమైన రహదారులు ఉండడంతో ఇతర పనుల కోసం చదువుల కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు ఎప్పటికప్పుడు అధికారులు సందర్శిస్తూ ప్రభుత్వం తీసుకెళ్లి ఇట్టి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చూడగలరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుల కాన్సిరాం సిపిఎం నాయకులు విజయ్ వివిధ గ్రామస్తులు అశోక్ వాసు ,రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు సబ్ కలెక్టర్ హారతి మాట్లాడుతూ రోడ్ల నిర్మాణాని ప్రభుత్వం 42 కోట్లు సాంక్షన్ చేసిందని సబ్ కలెక్టర్ గారు చెప్పుకొచ్చారు దీంతో కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని సబ్ కలెక్టర్ గారు విన్నవించడం జరిగింది త్వరలో కాంట్రాక్టర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పేదలకు త్వరగా అందించే విధంగా చూడాలి కలెక్టర్ గారిని కోరిన మాజీ ఎమ్మెల్యే శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్శంకరంపేట్(ఆ)మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల చెక్కుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్న లబ్ధిదారులకు దాదాపు సంవత్సరంన్నర నుండి ఎమ్మెల్యే సంతకం పెట్టకుండా పెండింగ్ లో ఉన్నందున లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి,ఈరోజు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు పార్టీ భేదాలు చూడకుండా అందరికీ కళ్యాణ లక్ష్మి లు ఇవ్వాలని కలెక్టర్ గారిని కోరారు.మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు.

కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందించి తొందర్లో వచ్చేలా చర్య తీసుకుంటామని చెప్పారు.. వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైఫ్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ దత్తు,



సీరియల్ నాయకులు సుభాష్, మాడిశెట్టిపల్లి సర్పంచ్ అశోక్, నాందేడ్ దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలపై ప్రశ్నిస్తే నోటీసులా..?

## - మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ ఆగ్రహం



బొల్లారం మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తే నోటీసులు జారీ చేయడం బాధాకరమని మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి కోసం నిలదీస్తే నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో తాము ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న 40 గజాల ఇల్లు విషయంలో ఇటీవల మున్సిపల్ అధికారులు నోటీసు జారీ చేయడం విడ్డూరమని గోపాలమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడే తమలాంటి వారిపై నోటీసులు ఇవ్వడం అన్యాయమని అన్నారు. అక్రమాలపై ప్రశ్నిస్తే నోటీసులు ఇవ్వడం సరైంది కాదని గోపాలమ్మ స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని, మున్సిపల్ అధికారుల చర్యలకు తాము భయపడబోమని ఆమె తెలిపారు. భవిష్యత్తులోనూ బొల్లారంలో జరిగే అక్రమాలపై తాము ఎల్లప్పుడూ ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ




పరిధిలోని వావిలాలలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అనుపమ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం పై సమావేశం





జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం లతో ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ ఏవం స్వచ్ఛ విద్యాలయం అంశాలపై హెచ్ఎం లకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలో తాగునీరు, టాయిలెట్లు, సబ్బుతో చేతులు కడుక్కోవడం, శానిటేషన్ పరిశుభ్రత అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు పాఠశాలలను స్వచ్ఛత అంశాల వైపుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలో విజయ్ కుమార్ కవిత సుధాకర్ సంధ్యారాణి ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ప్రారంభమైన

# గణేష్ నిమజ్జనాలు



బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవాని కుంటలో శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా ప్రారంభమయ్యాయి. కాలనీలో వార్డులలో మూడు రోజులపాటు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడిని ఉత్సవ నిర్వాహకులు మాధవానికుంటలో నిమజ్జనం చేశారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. విగ్రహాలను మున్సిపల్ కార్మికులు దగ్గరుండి కుంటలో నిమజ్జనం చేశారు. దీంతో కుంట పరిసరాల చుట్టూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛత కార్యక్రమాలు చేశారు.

# పటాన్ చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరలో ప్రారంభం





## - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు పట్టణంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నట్లు చెప్పారు. శుక్రవారం ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల్లో ఈ ఆసుపత్రి నిర్మించామని వెల్లడించారు. ఆసుపత్రిలో 200 పడకలతో 24 విభాగాలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు.

వీటిలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్ వంటి విభాగాలు ఉండనున్నాయి. అదనంగా ఎన్ఐసీయూ, ఎంఐసీయూ, డయాలసిస్, న్యూరో వార్డులు, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పథాలజీ ల్యాబ్‌లు, క్యాత్ ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ సౌకర్యాలు కల్పించామన్నారు.

పారిశ్రామిక ప్రాంతానికి ప్రత్యేకంగా ఉపయోగపడే విధంగా




కాలుష్యం వల్ల వచ్చే వ్యాధుల చికిత్స, ప్రమాదాల చికిత్స కోసం అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసుపత్రి నిర్వహణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా
పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో
అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉ
ంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది
కదా!

# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం

జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం.

కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే.అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడఎ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్ములుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం)



అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది.

ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి.ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం

ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గిన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు.

ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి

# సోయి, స్థాయి మరిచి మహిళా (ఏ ఈ ఓ) అవమానం, వేధింపులకు బాద్యులైన ఏఓ బాలు, మురళీ ని వెంటనే సస్పెండ్ చేయాలి..

**మహిళా ఏ ఈ ఓ కు పూర్తి రక్షణ కల్పించాలి**

**హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు**

**మంగళంపల్లి హుస్సేన్**



తుంగతుర్తి నియోజకవర్గం లో ఏ ఇ ఓగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగిని నూతనకల్లు మండలానికి చెందిన ఏవో బాలు, తుంగతుర్తి కి చెందిన ఏఓ మురళీ అనే వ్యవసాయశాఖకు చెందిన ఇద్దరు అధికారులు వేధింపులకు గురించేస్తున్నారని, వారిని వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుని, మహిళ ఉద్యోగినికి రక్షణ కల్పించాలని. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళం పెల్లి హుస్సేన్ మరియు ఆ సంస్థ సూర్యాపేట జిల్లా యూనిట్ అధికారులను, మరియు పోలీస్ లను కోరింది హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ వివరాలను అనుసరించి:మహిళా ఉద్యోగినికి (ఏఇఓ) జరిగిన అవమానాన్ని ఆమె పూర్తి స్థాయి లో చెప్పడానికి కొంచం వెనుకాడుతోంది అని హుస్సేన్ అన్నారు, ఇద్దరు ఏఓలు బాలు, మురళీ అనువారు అదికారులమనే సోయి, స్థాయి మరిచి రాత్రి సుమారు 9 -30 ఆమె నివాసంనుండి కిందికి దిగిరమ్మనడంతో ఉద్యోగిని భయభ్రాంతులకు గురి అయ్యింది అన్నారు, జరిగిన విషయాన్నీ నేషనల్ వుమెన్ రైట్స్ సోషల్ చేంజ్ ఆఫ్ ఇండియా, సూర్యాపేట యూనిట్ కు ఫిర్యాదు చేసింది అన్నారు ఇంకొన్ని విషయాలు కూడా ఆమె గోప్యంగా ఉంచే ప్రయత్నం చేస్తోంది అని అన్నారు. మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని, ఆమె పై దుష్ప్రచారం కూడా చేస్తున్నారని కూడా హ్యూమన్ రైట్స్ యూనిట్ కు ఫిర్యాదు చేసింది అన్నారు.వెంటనే ఆ సంస్థ అధ్యక్షులు హుస్సేన్ ఆ ఇద్దరు అధికారులను మందలించారు, వాళ్ళు ఇద్దరు మాట్లాడుతున్న తీరులో వాళ్ళు మిస్ బిహేవ్ చేసినట్లుగా నిర్ధారణ అయిపోతున్నట్లు హుస్సేన్ అనుమానాలు వ్యక్తం చేసారు, వెంటనే సంబందిత అధికారులు,పోలీస్ లు మహిళా ఉద్యోగి రక్షణ కల్పించి,వ్యవసాయం శాఖకు చెందిన ఇద్దరు ఏఓలు అదే శాఖకు చెందిన మహిళా ఏఈఓ ను ఎందుకు టార్గెట్ చేసారు?,ఇంకా ఏమైనా శాకాపరమైన లావాదేవీల విషయంలో ఆమెను బ్లాక్ మెయిల్ చేస్తున్నారా!అనే కోణం లో విచారణ చేసి, సోయి స్థాయి మరిచి ప్రవర్తించిన ఆ ఇద్దరు అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కోరుకుంతుందని,ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ కోరారు

# నకిలీ పాస్ పుస్తకాలతో బ్యాంక్ లకు కుచ్చుటోపి...!!

**కురవిలో పట్టుబడిన నకిలీ పాస్ పుస్తకాల ముఠా.**

**పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడించిన**

**మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు.**

**ముగ్గురు అరెస్ట్..!! మరికొందరిపైన**

**అనుమానాలు..??!!**

**కొందరు బ్యాంకు ఉద్యోగుల ప్రమేయం కూడా ఉ**

**ందంటూ ఆరోపణలు..??**

**కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక్కటి కాదు....,**

**పదుల సంఖ్యలో నకిలీలోన్ లు ఉండి ఉండవచ్చు**

**గుసగుసలు..??**

**ఆనవాళ్లు దొరికిన అన్ని బ్యాంకుల పైన**

**సమగ్రవిచారణ జరపాలని, తీగలాగి.., బాగోతం**

**బట్టబయలు చేయాలంటున్న ప్రజలు.**





కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పాస్ పుస్తకాలతో లోన్ లు కాజేస్తూ బ్యాంకులకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. తీగలాగితే మరింత అవినీతి డొంక కదులుతుందని, అరెస్ట్ అయిన ముగ్గురే కాకుండా మరికొందరు పాత్రధారులు, సూత్రదారులు బయటకు వస్తారంటున్నారు ప్రజలు.. కురవి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ అక్రమవ్యవహారానికి సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారు మూడ్ బాలాజీ, బానోత్ హరికిషన్, భాను వర్జన్,లు లోన్ కోసం బ్యాంక్ ల దగ్గరికి వెలితే కనీసం పట్టించుకోకుండా, సవాలక్ష కొర్రీలతో రాచిరంపాన పెట్టే బ్యాంకు సిబ్బంది తీరుతో విసిగి వేసారిపోయి ఇంక తమకు లోన్ రాదు, అంతో ఇంతో ఖర్చయినా సరే లోన్ ఇప్పించే వారుంటే బాగుండు అనే పరిస్థితి లో ఉన్నవారిని టార్గెట్ చేసుకున్న పై...ముగ్గురు నిందితులు మరికొందరి సహకారంతో నకిలీ పాస్ పుస్తకాల దందాకు తెరతీశారు. వీరు ముగ్గురు కలిసి కురవి మండలంలో కొంతమంది రైతులను మభ్యపెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని దానికి ఖర్చు అవుతుంది అని చెప్పి, వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10,000 వసూళ్లు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారు. వ్యవహారం అంతా వాల్లే చూసుకునే ఒప్పందంతో నకిలీ పాస్ పుస్తకాల ద్వారా కురవి మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఒకరికి,డోర్నకల్ యూనియన్ బ్యాంకు లో ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకులో ఒకరికి, మహబూబాబాద్ కెనరా బ్యాంకులో ముగ్గురికి ఇలా లోన్ లు గా ,రూ.16,90,000/- విలువ గల లోన్ లు ఇప్పించారు. సదరు నిందితులు మరల కురవి యూనియన్ బ్యాంక్ లో మరికొంతమందికి అక్రమ పద్దతిలో లోన్ లు ఇప్పించాలనే ఆలోచనతో కురవి మండల కేంద్రానికి కి వచ్చారు. మరికొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి, వీటికి నకిలీ 1బి, ఈసి లు తయారు చేసే పనిలో ఉండగా పోలీసులు వీరిని పట్టుకున్నారని డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు. వీరిని అరెస్ట్ చేయకపోతే సుమారు ఒక కోటి రూపాయల వరకు బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవాళ్ళని డిఎస్పీ తిరుపతిరావు అన్నారు.

ఈ ముఠాకు చెందిన మరికొంత మంది పరారీలో లో వున్నారని, ఈ రకంగా ఏ ఏ బ్యాంక్ ల నుండి ఎవరెవరు ఎంతెంత రుణాలు తీసుకున్నారో విచారణ జరుపుతామన్నారు. ఎవరినీ ఉపేక్షించేది లేదని, ఇంకా ఈ..అక్రమ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉందో కూడా తేలుస్తామని, ఎవరెవరు ఇలా లోన్ తీసుకున్నారో వారిని కూడా అరెస్ట్ చేస్తామని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.ముగ్గురి వద్దనుంచి 23 నకిలీ పాస్ పుస్తకాలు, ఒక లాప్ టాప్, ఒక కంప్యూటర్, రెండు ప్రింటర్ లు, మూడు సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు. ఇదిలా ఉండగా కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక కేసే వెలుగుచూసిందని, తీగలాగితే పదుల సంఖ్యలో నకిలీలలు, లక్షలాది రూపాయల అక్రమలోన్ ల పంపిణీ బయటపడుతుందని పులువురు గుసగుసలాడుతున్నారు. ఈ.. వ్యవహారంలో బ్యాంక్ లకు చెందిన సిబ్బంది సహకారం కూడా ఉండి ఉంటుందని ప్రజలు అంటున్నారు.

ఈ...ముగ్గురితో వదిలేయకుండా అక్రమార్కుల గుట్టు పూర్తిగా రట్టు చేయాలని పోలీస్ శాఖను ప్రజలు కోరుతున్నారు.విలేకరుల సమావేశంలో ,రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టైమ్ 100 ఎఐ జాబితాలో కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్



న్యూఢిల్లీ: కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ఎస్ ప్రతిష్ఠాత్మక టైమ్ 100 ఎఐ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఎఐ రంగంలో దూరదృష్టి నాయకత్వం, ఎంటర్‌ప్రైజ్ ఎఐ అభివృద్ధికి చేసిన కృషికి ఈ గౌరవం లభించింది. 2023లో కాగ్నిజెంట్ 1 బిలియన్ పెట్టుబడి పెట్టి, సినాప్సె స్కిల్లింగ్ ఇనిషియేటివ్ ద్వారా దాదాపు 10 లక్షల మందికి ఎఐ నైపుణ్య శిక్షణ అందిస్తోంది. ఇటీవల 53 దేశాల్లో 53,000 ఉద్యోగులతో నిర్వహించిన జనరేటివ్ ఎఐ హాకథాన్ గిన్నిస్ రికార్డు సాధించింది. అంతేకాక, 5 లక్షలకుపైగా ఎఐ ఆవిష్కరణ ఆలోచనలను వెలికి తీయడానికి బ్లూబోల్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. వివిధ అంతర్జాతీయ బోర్డుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ, రవి కుమార్ గ్లోబల్ ఎఐ భవిష్యత్తుకు దారితీస్తున్నారు.

## ఎసిబి వలలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు



ఎసిబి వలలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు చిక్కుకున్నారు. వీరిలో ఒకరు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖిలా వరంగల్ తహసిల్దార్ కాగా, కరీంనగర్ జిల్లాలో ఇంటి నెంబర్ కోసం రూ.20 వేలు డిమాండ్ చేసి, పంచాయతీ కార్యదర్శి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే..ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు ఇంటిపైన శుక్రవారం ఉదయం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేయడం వరంగల్ ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించింది. హనుమకొండ చైతన్యపురి కాలనీలో ఉంటున్న ఖిలా వరంగల్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న బండి నాగేశ్వరరావు సొంత ఇంట్లో, ఖమ్మంలోని అతని మరొక ఇంటిపై అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. అతని బంధువులు, సన్నిహితుల ఇళ్లలో ఎనిమిది చోట్ల కూడా దాడులు చేసినట్లు తెలిసింది.

ఖిలా వరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వరరావు సుదీర్ఘకాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన గతంలో కాజీపేట, హసన్‌పర్తి, ఖిలా వరంగల్ మండలాల తహశీల్దార్ చాలాకాలంగా పని చేశారు. హసన్‌పర్తి, కాజీపేట, గతంలో ఖిలా వరంగల్‌లో గతంలో ఆయన పనిచేసినప్పుడు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఈ విషయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని ఆరోపణలపైనే అధికారులు విచారణ చేసి ఆయన ఆస్తులపై శుక్రవారం తెల్లవారుజాము నుంచి దాడులు నిర్వహించగా, అనేక అక్రమ ఆస్తులను గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగేశ్వరరావును హనుమకొండలోని ఆయన ఇంట్లోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై వరంగల్ రేంజ్ ఎసిబి డిఎస్‌పి సాంబయ్యను వివరణ కోరగా స్పందించలేదు.గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుపడ్డాడు. నిర్మాణం జరిగిన ఇంటికి నెంబర్ ఇవ్వడానికి లబ్ధిదారుడు నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఎసిబి డిఎస్‌పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చల్లూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి డబ్బులు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇదిలావుండగా, చల్లూరు పంచాయతీ కార్యదర్శి ఎసిబికి పట్టుబడ్డాడన్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు పంచాయతీ కార్యాలయానికి చేరుకొని టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## అవసరం మేరకే బయటకు వెళ్ళాలి..

**వాతావరణ శాఖ హెచ్చరిక**

గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సాయంత్రం 6 గం.ల ప్రాంతంలో వర్షం దంచికొట్టింది. ఏకధాటిగా 45 ని.లు భారీ వర్షం కురిసింది. హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపించాయి.లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పట్టింది.

# నేటి నుంచి అసెంబ్లీ



హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ, శాసనమండలి (కౌన్సిల్) వర్షాకాల సమావేశాలు శనివారం (30న) ప్రారంభంకానున్నాయి. కాళేశ్వ రం ప్రాజెక్టు అవినీతి, అక్రమాలపై పిసి ఘోష్ కమిషన్ స మర్పించిన నివేదిక, ఇంకా అనేకానేక అంశాలపై పాలక, ప్రతిపక్షాల మధ్య వాగ్బాణాలతో అసెంబ్లీ దద్ధరిల్లే అవకాశం ఉంది. దీనికి వ్యూహా, ప్రతివ్యూహాలతో సమాయత్తమయ్యాయి. శనివారం ఉదయం శాసనమండలి, శాసనభ సమావేశాలు ఉదయం 10.30గంటలకు ప్రారంభం కానున్నాయి. శాసనసభ ప్రారంభంకాగానే ఇటీవల మరణించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు సభ సంతాపం వ్యక్తం చేస్తుంది. అదే సమయంలో ఇటీవల మరణించిన మండలి మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డికి సభ్యులు సంతాపం వ్యక్తం చే స్తారు. రెండు సభలు వాయిదా పడిన తర్వాత స్పీకర్ గడ్డం ప్ర సాద్ కుమార్ అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సల హా సంఘం (బిఎసి) సమావేశం జరుగుతుంది.కౌన్సిల్ చైర్మ న్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన శాసనమండలి వ్యవహారాల సలహా సంఘం సమావేశమవుతుంది. స్పీకర్ ప్ర సాద్ కుమార్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఈ వర్షాకాల సమావేశాల్లో చేపట్టబోయే అజెండాను ఖరారు చేస్తా రు.ముఖ్యంగా కాళేశ్వరంప్రాజెక్టుపై నియమించిన జస్టిస్ ఘోష్ సమర్పించిన నివేదికపై ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల మధ్య హోరా హోరీగామాటల యుద్ధం జరుగుతూనే ఉంది. ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తుండగా, ముందుగానే తమకు ఇవ్వాలంటూ ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రతిపాదించి చర్చించిన తర్వాత సభ్యుల అభిప్రాయం మేరకు ప్రభుత్వం తీసుకోబోయే చర్యల గురించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేదా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించే అవకాశం ఉంది. దీనిపై సభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బిఆర్‌ఎస్ ప్రయత్నించింది.ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులను కోరగా, తాను చేయగలిగింది ఏమీ లేదని, స్పీకర్‌కు లేఖ ఇవ్వాలని ఆయన సూచించినట్లు సమాచారం. ఈ అంశంపై సభలో వాడి వేడి చర్చ జరిగే అవకాశం ఉంది. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు బిఆర్‌ఎస్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, ఘోష్ కమిషన్ నివేదిక తప్పుల తడకగా ఉందని, ఈ నివేదికలో నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి టి. హరీష్ రావు ఇదివరకే కోర్టుకు వెళ్ళగా, కోర్టు స్టే ఇచ్చేందుకు ససేమిరా అన్న సంగతి తెలిసిందే.భారీ వర్షాలు, వరదల కారణంగా ఆదిలాబాద్, కామారెడ్డి తదితర జిల్లాలు అతలకుతలం కావడం, ప్రజలు నిరాశ్రయులు కావడం, పంట పొలాలు దెబ్బతినడంపై సుదీర్ఘంగా చర్చించి, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఇతోధికంగా సహాయం అందించాలని కేంద్రాన్ని కోరుతూ సభ తీర్మానం చేసే అవకాశం ఉంది.బిసి రిజర్వేషన్లపై గత అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించిన సంగతి తెలిసిందే. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రతిస్పందన లేనందున ఏ విధంగా ముందుకు వెళదాం అనే అంశంపైనా సభ్యుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. బిసి రిజర్వేషన్లపై బిలుల్లపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. కర్నాటక తరహాలో ప్రభుత్వమే జివో విడుదల చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించే అంశంపైనా సాధ్యసాధ్యాలపైనా సభలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడం, మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా బిల్లు ఆమోదించి రాష్ట్రపతి, గవర్నర్‌కు పంపిస్తే వాటిపై 90 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వాలే వాటికి ఆమోదం లభించినట్లు అమలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపైనా ఈ సందర్భంగా చర్చకు రానున్నాయి. చట్టపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కానిపక్షంలో పార్టీలే స్వతహాగా బిసి రిజర్వేషన్లు కల్పించుకోవాలన్న అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఇదిలాఉండగా ఈ సమావేశాల్లోనే ఉప సభాపతి ఎన్నిక జరిగే అవకాశం ఉంది. డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌ను ఉప సభాపతిగా ఎన్నుకోవాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి శనివారం స్పీకర్ ఆదేశం మేరకు అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ వెలువరించే అవకాశం ఉంది. ఎమ్మెల్యే నాయక్ ఒక్కరే నామినేషన్ వేస్తే ఏకగ్రీవమవుతారు. ప్రతిపక్షం నుంచి ఎవరైనా నామినేషన్ దాఖలు చేసినట్లయితే ఎన్నిక అనివార్యమవుతుంది.

శనివారం జరిగే బిఎసి సమావేశంలో అజెండాతో పాటు ఎన్ని రోజులు నిర్వహించాలన్న అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వచ్చే నెల 5న మిలాద్ ఉన్ నబీ పండుగ, 6న వినాయక నిమజ్జనం ఉండడం వల్ల 4వ తేదీన సమావేశాలను ముగించే అవకాశం ఉందని తెలుస్తోంది. నిమజ్జనం సందర్భంగా పోలీసులు భారీ ఎత్తున బందోబస్తులో ఉండాల్సి వస్తుంది కాబట్టి సమావేశాలను ఈ లోగా ముగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.ఇదిలాఉండగా శాసనమండలికి ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ హాజరవుతారా? లేదా? అనే ఉత్కంఠ నెలకొంది. వారిరువురి ఎన్నికపై బిఆర్‌ఎస్ లేవదీసిన అంశాలతో కోర్టు ఏకీభవిస్తూ వారిని తిరిగి ఎన్నుకోవాలని సుప్రీం కోర్టు తాజాగా తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే వారిరువరి సభ్యత్వాలను శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి ఇంత వరకూ రద్దు చేయలేదు. దీంతో వారు సభ్యులుగానే ఉన్నారు కాబట్టి సభకు హాజరవుతారా? హాజరైతే సుప్రీం తీర్పు మాటేమిటీ? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సభకు వారు వచ్చినప్పుడు చైర్మన్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటిస్తారో వేచి చూడాలి.

# గత పదేళ్లలో అధికారులు ఎన్ని కేజీల బంగారం సీజ్ చేశారో తెలిస్తే.. వామ్మో అనాల్సిందే..!



లెక్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది....కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు...వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండ గురించి తెలుసుకుందామా..కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారంప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారంఅక్షరాలా 31,772.34 కిలోలట! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023-24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖతాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి2015-16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016-17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017-18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018-19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019-20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020-21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది.

2021-22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022-23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023-24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024-25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే, దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లైయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.

ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## వ్యాపారం

# భారత్‌లోనే ఐఫోన్17 తయారీ



భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. తాజాగా యాపిల్ సంస్థ తన కొత్త మోడల్ 'ఐఫోన్ 17' ఉత్పత్తిని భారతదేశంలో ప్రారంభించింది. నివేదిక ప్రకారం, బెంగళూరులోని ఫాక్స్‌కాన్ కొత్త తయారీ ప్లాంట్‌లో ఈ ఉత్పత్తి లాంచ్ చేసింది. దాదాపు రూ.25,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన ఈ కేంద్రం, చైనా వెలుపల ఫాక్స్‌కాన్‌కు రెండో అతిపెద్ద తయారీ యూనిట్ కావడం విశేషం. భారతదేశంలో ఐఫోన్ తయారీ కేంద్రం ఏర్పాటు అవుతుండటంతో గతంలో 300 మందికి పైగా చైనా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను ఫాక్స్‌కాన్ భారతదేశానికి పంపింది. అయితే ఉత్పత్తి ప్రారంభానికి ముందు చైనా ఈ నిపుణులను అకస్మాత్తుగా వెనక్కి పిలిపించింది. దీంతో ఐఫోన్ 17 ఉత్పత్తిలో కొంత ఆలస్యం ఏర్పడింది.ఫాక్స్‌కాన్ ఈ అడ్డంకిని అధిగమించడానికి తైవాన్‌తో సహా ఇతర దేశాల నుండి నిపుణులను నియమిస్తోంది. అయినప్పటికీ ప్రస్తుతం ఐఫోన్ 17 ఉత్పత్తి చిన్న స్థాయిలో మాత్రమే ప్రారంభమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా తయారీ సరఫరా గొలుసును చైనా నుండి దూరంగా తరలించే ప్రయత్నాలలో భాగంగా యాపిల్ భారతదేశాన్ని ఒక కీలక భాగస్వామిగా చూస్తోంది. దీని ఫలితంగా అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతిలో భారతదేశం చైనాను అధిగమించింది. పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో అమెరికా దిగుమతి చేసుకున్న స్మార్ట్‌ఫోన్‌లలో 'మేడ్ ఇన్ ఇండియా' ఫోన్ల వాటా 44 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే సమయంలో ఇది కేవలం 13 శాతం మాత్రమే ఉంది. మరోవైపు ఇదే కాలంలో చైనా వాటా 61 శాతం నుండి 25 శాతానికి పడిపోయింది.భారత ప్రభుత్వం దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఇండియా ఐఫోన్ తయారీ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. మార్కెట్ పరిశోధనా సంస్థ కెనాలిస్ ప్రకారం, 2025 జనవరి నుండి జూన్ వరకు భారతదేశంలో 2.39 కోట్ల ఐఫోన్‌లు తయారయ్యాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 53 శాతం అధికంగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో (జనవరి-జూన్) ఐఫోన్ తయారీ సంఖ్య 1.50 కోట్లు ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన 52 శాతం వృద్ధి నమోదైంది. అమెరికాలో అమ్ముడవుతున్న మొత్తం ఐఫోన్‌లలో 78 శాతం భారతదేశంలోనే తయారవుతున్నాయి. పరిశోధనా సంస్థ సైబర్ మీడియా రీసెర్చ్ ప్రకారం, భారతదేశం నుండి ఐఫోన్ ఎగుమతులు 2.28 కోట్ల యూనిట్లకు పెరిగాయి. భారత్‌లో యాపిల్ తన ఉత్పత్తిని వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తున్నాయి. హైటెక్ అసెంబ్లీ లైన్‌లను చైనా ఇంజనీర్లు నిర్వహించి, భారతీయ కార్మికులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ కీలకమైన సహకారం కోసం ఉత్పత్తికి ఆటంకాలు కలగకుండా భారత ప్రభుత్వం చైనా ఇంజనీర్లకు వీసా సౌకర్యాలను కూడా కల్పించింది. ఈ చర్యలు భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ తయారీ రంగంలో ఒక శక్తిగా ఎదగడానికి దోహదపడుతున్నాయి.

# విదేశీ లీగ్స్‌లో అశ్విన్.. కోచ్‌గా, కామెంటేటర్‌గా రాణించే ఛాన్స్..!




అంతర్జాతీయ క్రికెట్‌కు.. ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ తదుపరి ఏ నిర్ణయం ఏంటీ? అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఐపీఎల్లో అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న యశ్ ఇకపై ఏ లీగ్‌లో ఆడుతాడు? అనేది త్వరలోనే తెలియనుంది. ఈ వెటరన్ ప్లేయర్ మాత్రం విదేశీ టీ20 లీగ్స్‌పై ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం.

16 ఏళ్ల ఐపీఎల్ కెరీర్లో పొట్టి ఫార్మాట్ గురించి అణువణువు తెలుసుకున్న అశ్విన్ పలు విదేశీ ఫ్రాంచైజీలను ఆకర్షిస్తున్నాడు.

మ్యాచ్ విన్నర్ అయిన ఈ స్పిన్ ఆల్‌రౌండర్‌ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీపడుతున్నాయి. వీటిలో హండ్రెడ్ లీగ్, మేజర్ లీగ్ క్రికెట్, ఇంటర్నేషనల్ టీ20, ఎస్ఏ20.. వంటివి అశ్విన్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు పావులు కదుపుతున్నాయి. భారత జట్టు తరఫున, ఐపీఎల్‌లో ఐదు జట్ల తరఫున చిరస్మరణీయ ప్రదర్శన చేసిన బౌలర్ అశ్విన్. క్యారమ్ బాల్స్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టించే అతడు ఇకపై విదేశాల్లో తన స్పిన్ మ్యాజిక్ చూపించాలని భావిస్తున్నాడు. ఈ తమిళ తంబీ రికార్డులు తెలిసి అతడిపై కోట్లు కుమ్మరించేందుకు పలు విదేశీ లీగ్ జట్ల యజమానులు కాచుకొని ఉన్నారు.

ఇంగ్లండ్ గడ్డపై జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్‌లోని జట్లు అశ్విన్‌తో ఒప్పందం కోసం తహతహలాడుతున్నాయి. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ ఫ్రాంచైజీలు, యూఈఏలోని ఐఎల్‌టీ20, దక్షిణాఫ్రికాలో కొనసాగుతున్న ఎస్ఏ20 లీగ్ జట్లు కూడా ఈ వెటరన్ ప్లేయర్‌ను సొంతం చేసుకోవాలని అనుకుంటున్నాయి.

**ఇవేవీ కుదరకుంటే..**

ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచిన అశ్విన్ ఐపీఎల్‌కు టాటా చెప్పాడు. ప్రస్తుతం అతడికి 38 ఏళ్లు. స్పిన్నర్ కాబట్టి మరో రెండు మూడేళ్లు ఆడగల సామర్థ్యం అతడి సొంతం. అయితే.. ఈ స్పిన్ దిగ్గజం అవసరమైతే కోచ్‌గానూ అవతారం ఎత్తేందుకు సిద్ధమవుతున్నాడు. ఇవేవీ కుదరకుంటే కామెంటేటర్‌గానూ అశ్విన్ రాణించే అవకాశాల్ని కొట్టిపారేయలేం.

ఎందుకుంటే మాజీ ఆటగాళ్లు చాలా మంది కామెంటరీ బాక్స్‌లో అలరిస్తున్నారు. ఈమధ్యే అన్ని ఫార్మాట్లకు అల్విదా పలికిన ఛతేశ్వర్ పూజారా ఇంగ్లండ్ పర్యటన నుంచే విశ్లేషకుడిగా కొత్త అధ్యాయం మొదలు పెట్టాడు. ఆట గురించి లోతైన అవగాహన కలిగిన అశ్విన్ కూడా మైక్ అందుకుంటే గలగలా మాట్లాడుతూ అభిమానులను ఎంటర్‌టైన్ చేయడం పక్కా అంటున్నారు క్రీడా పండితులు.

## క్రీడలు

# భారత్ బోణీ.. ఆసియా కప్ హాకీ



**రాజ్‌గిర్ :** బీహార్ ఆతిథ్యమిస్తున్న ఆసియా కప్ హాకీలో భారత జట్టు బోణీ కొట్టింది. పూల్ ఏలో భాగంగా రాజ్‌గిర్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్.. 4-3తో చైనాపై విజయం సాధించి టోర్నీలో శుభారంభం చేసింది. భారత్ తరఫున జుగ్‌రాజ్ సింగ్ 18వ నిమిషంలో తొలి గోల్ కొట్టగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ (20వ ని., 33వ ని., 47వ ని.) గోల్స్‌తో విజృంభించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.చైనా ఆటగాళ్లలో షిహావో (12వ ని.), బెన్‌హయ్ (35వ ని.), జిషెంగ్ (42వ ని.) గోల్స్ చేశారు. తొలి క్వార్టర్‌లో 0-1తో వెనుకబడ్డ భారత్.. రెండో క్వార్టర్స్ మొదలయ్యాక రెండు నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ కొట్టింది. హర్మన్‌ప్రీత్ వరుసగా పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచి భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. చివరి క్వార్టర్ వచ్చేసరికి ఇరుజట్లు 3-3తో సమంగా ఉండగా 47వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్ చేసి టీమ్ఇండియాకు విజయాన్ని అందించాడు.

# గజకర్ణ - గోకర్ణ విద్యలు



**పరకాయ ప్రవేశ విద్య తెలిసిన శరభుడు, ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుడు.. రత్నాకర మహారాణి కాంతిసేనవల్ల మోసపోయారు. వీరసేనుడనే మహారాజును ఆశ్రయించారు. మహేంద్రజాల విద్య తెలిసిన వీరసేనుడు సైతం కాంతిసేన వల్ల పరాభవం పొందాడు. దాంతో టక్కు- టమార విద్యలు తెలిసిన గజదొంగలను కాంతిసేనపై ఉసిగొల్పాడు వీరసేనుడు.మరోసారి టక్కరి, టమారి రత్నాకర నగరానికి వెళ్లారు. అంతకుముందు వచ్చిన వీరసేనుడి లాంటివాళ్లకు ఆశపెట్టినట్టే.. వీళ్లను కూడా పెళ్లి చేసుకుంటానని మోసపుచ్చింది కాంతిసేన. పెళ్లికి ముందే విద్యలను ధారపోయాలని నియమం పెట్టింది. ఆనక పెళ్లి మాట పక్కనపెట్టి.. ఖైదులో పెట్టించింది.ఆ ఉదంతంతో వీరసేనుడికి పట్టుదల పెరిగింది. కాంతిసేన వద్దనున్న విద్యలకంటే పైస్థాయి విద్యలు కలవారిని ఆశ్రయించి, ఎలాగైనా ఆమెను పరాభవించాలని దీక్ష పూనాడు. శాంబరీ విద్యలు నేర్చిన వారిని వెతుక్కుంటూ దేశాటనం చేయసాగాడు.ఒక అగ్రహారంలో అతనికి జలంధరుడనే బ్రాహ్మణుడు లభించాడు. ఆయనకు గజకర్ణ- గోకర్ణ విద్యలు తెలుసు. మాయా విద్యల్లో ఆ రెండిటికీ పైన విద్యలు లేవు. కానీ, జలంధరుడు మహాతపశ్శాలి. ఆయన తన విద్యలను ఎవరిపైనా ప్రయోగించడు. పరుల సొమ్ముకోసం ఆరాటపడడు. తనకు కలిగినంతలో అందరికీ ఉపకారం చేస్తాడు. పైగా వృద్ధుడు.ఆయనకు కామందకుడనే కుమారుడు ఉన్నాడు. తండ్రి సకల విద్యాకోవిదుడు కాగా, కొడుక్కు మాత్రం చదువు అబ్బలేదు. వీరసేనుడు అతనితో పదిరోజులు స్నేహం చేశాడు. ఒకనాడు..**

**“మిత్రమా! ఇంతకాలం నువ్వు పెళ్లి చేసుకోలేదేం?! నీకు పిల్లనిస్తామని ఎవరూ రాలేదా?” అని అడిగాడు వీరసేనుడు.**

“నాకు నచ్చిన పిల్ల ఇంతవరకూ దొరకలేదు” అని కామందకుడు సమాధానం ఇచ్చాడు.

“నా ఎరుకలో నీకు తగిన సంబంధం ఉంది. ఆమె రత్నాకర నగరానికి మహారాణి. అందంలో రంభ. విద్యలలో సరస్వతి” అని వీరసేనుడు ఇంకా ఏదో చెబుతుండగానే.. “అలాంటి పిల్లే కావాలి.. నాకు అలాంటి పిల్లే కావాలి!” అన్నాడు కామందకుడు.

“కానీ, ఆమెకు పరకాయ ప్రవేశం, మహేంద్రజాలం వంటి విద్యలు తెలుసు. నువ్వు మీ తండ్రిగారిని అడిగి, గజకర్ణ %--% గోకర్ణ విద్యలు సంపాదించుకో. ఆ తరువాత ఆమెను జయించి, పెళ్లాడటం ఎలాగో నేను చెబుతాను” అని వీరసేనుడు ప్రబోధించాడు.

దాంతో కామందకుడు తండ్రి వద్దకు వెళ్లి.. కాంతిసేన గురించి చెప్పాడు. తనకు రెండు విద్యలూ ఇమ్మని అడిగాడు.

“మనకు రాచకన్యలు ఎందుకు నాయనా?! నీలాంటి అల్పప్రజ్ఞావంతుడు అందలం ఎక్కాలని ఆశ పడకూడదు. దొరికిన దాంట్లో సంతృప్తి పడటం నేర్చుకో” అని నచ్చజెప్పాడు జలంధరుడు.

అయినా కామందకుడు వినలేదు. తనకు విద్యలు ఇవ్వకపోతే, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విసిగిపోయిన జలంధరుడు చివరికి అంగీకరించాడు.

“రెండు విద్యలూ భరించే శక్తి నీకు లేదు. కనుక గజకర్ణ విద్య ఇస్తున్నాను. తెలివి గలవాడవైతే ఆ విద్యతోనే అనుకున్నది సాధించుకోగలవు” అని చెప్పాడు.

కామందకుడు సరేనంటూ వీరసేనుడితో కలిసి రత్నాకర నగరానికి వెళ్లాడు. ఊరి బయట విడిది చేసి.. “నా మిత్రులను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పుకోవాలి. లేదా మేం తీసుకోబోయే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుంది” అని కాంతిసేనకు వర్తమానం పంపాడు.

కాంతిసేన వెంటనే తన చెలికత్తె అయిన కేసరిణితో తిరుగు సందేశం పంపించింది.

“ఆర్యా! తమముందు మా మహారాణి తన విద్యలను ప్రదర్శించదు. ఇంతకుముందు వచ్చినవారంతా ఆమెను మోసగించబోయి.. వారే మోసపోయారు. దీనిలో ఆమె తప్పేమీ లేదు. ఆమె ప్రస్తుతం మిమ్మల్ని పెళ్లాడటానికి అంగీకరించింది. ఆమెను చేపట్టి, మీ విద్యలను ఆమెకిచ్చి.. ఆమె విద్యలను మీరు గ్రహించండి” అన్నది కేసరిణి.

“గతంలో మీ మహారాణి చేసిన మోసాలన్నీ నాకు తెలుసు. తాళి కట్టిన తరువాత మాత్రమే.. నా విద్యలను ఆమెకిస్తాను” అని జవాబిచ్చాడు కామందకుడు.

“సరే.. ఏర్పాటు చేస్తాను” అంటూ వెళ్లింది కేసరిణి.

పెళ్లినాడు ఒక దాసికి తన వేషం వేసి పంపింది కాంతిసేన. కామందకునికి ఆ వైనం తెలియక దాసి మెళ్లోనే పుస్తె కట్టాడు. వెంటనే తన విద్యను ఆమెకు ధారపోశాడు. వెనువెంటనే ఆ దాసి, ఆ విద్యను కాంతిసేనకు ఇచ్చేసింది. క్షణం ఆలస్యం లేకుండానే కామందకుడు కారాగారం పాలయ్యాడు.

వీరసేనుడు, అతని మిత్రులు హతాశులై.. ఆ వార్తను జలంధరుని చెవిన వేశారు. ఆయన పాపం కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు. ఆ సమయానికి అక్కడ జలంధరుని శిష్యుడు రత్నపాదుడనే వాడున్నాడు.

“గురువుగారూ! మీ గోకర్ణ విద్యను నాకు ప్రసాదించండి. ఆ విద్య సాయంతో కాంతిసేనను జయించి, మన కామందకుణ్ని రక్షిస్తాను. అలా చేయలేకపోతే నేను తిమ్మరుసు మనవడినే కాదు” అన్నాడు.

“నాయనా! నువ్వు బుద్ధిమంతుడివి. చెప్పిన పని తప్పకుండా చేయగలవని నాకు నమ్మకం ఉంది. నీకిప్పుడే మంత్రోపదేశం చేస్తాను. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా కార్యం చక్కపెట్టుకుని రా” అంటూ జలంధరుడు విద్యను ఉపదేశించాడు.

వెంటనే రత్నపాదుడు బయల్దేరి రత్నాకర నగరానికి వెళ్లాడు. గోకర్ణ విద్యా ప్రభావంతో అక్షౌహిణుల కొద్దీ సైన్యాన్ని సృష్టించాడు. భేరీ భాంకారనాదాలతో సేనావాహిని నగరాన్ని ముట్టడిస్తున్నట్లు మాయ కల్పించాడు.

ఉరుములేని మెరుపులా వచ్చిపడ్డ ఉపద్రవానికి పౌరులందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, పారిపోవడం మొదలుపెట్టారు. కాంతిసేన, ‘ఇదంతా నిజం కాదు. ఎవరూ భయపడవద్దు’.. అని అందరికీ నచ్చజెప్పింది. కానీ, ఎవరికీ ధైర్యం చాలలేదు.

కొద్దిసేపటికి సైన్యాలన్నీ మాయమైపోయాయి. ఆ అలజడి నుంచి తేరుకునేంతలోపే భూకంపం పుట్టింది. రత్నాకర నగరం బొంగరంలా తిరగసాగింది. ఇళ్లన్నీ కూలిపోతుండగా పౌరులందరూ హాహాకారాలు చేయసాగారు. ఇంత జరుగుతున్నా రత్నపాదుడు ఎవరికీ కనిపించడం లేదు. జరుగుతున్న దానికి కారణం ఏమిటో, ఈ ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో కాంతిసేనకు అర్థం కావడం లేదు. మరికొద్దిసేపటికి భూకంపం ఆగింది. పడిపోయిన ఇళ్లన్నీ ఎప్పటిలాగే నిలబడ్డాయి.

‘హమ్మయ్య!’ అనుకునేంత లోగానే ఆకాశం నిండా చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. వర్షానికి బదులుగా పిడుగులు కురవసాగాయి. రత్నాకర నగరం భీకర జ్వాలల్లో చిక్కుకుపోయింది. ఈ మహాప్రళయానికి పౌరులందరూ తల్లడిల్లిపోసాగారు. కలలో వచ్చిన బాధకు ఉలిక్కిపడి మేల్కొనగానే ఏమీ కనిపించని విధంగా.. మళ్లీ కొంతసేపటికి అంతా సద్దుమణిగింది.

పౌరులందరూ కాంతిసేన వద్దకు పోయి.. దీనికి ఎలాగైనా ప్రతిక్రియ చేయాలని మొరపెట్టుకున్నారు.

కాంతిసేన వారికి ధైర్యం చెప్పి.. “మన నగరంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే జాడలు తీసి రండి” అని నాలుగు దిక్కులకూ దూతలను పంపించింది.

అలా వెళ్లిన దూతలు కొందరికి.. ఒక దేవాలయంలో రత్నపాదుడు కనిపించాడు.

“అయ్యా! మీరెవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?” అని ప్రశ్నించారు.

“నేనెవరైతే మీకెందుకు.. నా జోలి మీకేల?” అంటూ వారిని తిరస్కారంగా తోలేశాడు రత్నపాదుడు.

ఆ దూతలు మహారాణికి వార్త నివేదించారు. అప్పుడామె కేసరిణిని అతని మీద ప్రయోగించింది.

రత్నపాదుడి దగ్గరికి వచ్చిన కేసరిణి.. “ఆర్యా! మీ వేషం చూస్తుంటే భూసురులని తెలుస్తున్నది. మా నగర ప్రజలకు ఆశ్చర్యకరమైన వింతలను కనబరిచినవారు తమరే అనుకుంటాను. మా మహారాణి మీ క్షేమం తెలుసుకుని రమ్మంది” అని చతురంగా మాట్లాడింది కేసరిణి.

కొన్ని విలువైన బహుమతులను కూడా సమర్పించింది. అందుకు రత్నపాదుడు మెత్తబడకుండా.. “ఓహో! నువ్వు కేసరిణివా? మీ మహారాణి ఆతిథ్యానికి సంతోషించాను. మాది దక్షిణ దేశం. దేశాటన చేస్తుంటే మీ ఏలికసాని మాయావిద్యా ప్రాభవాన్ని గురించి అందరూ చెప్పుకోగా విని వచ్చాను. అవును గానీ, నేను చూపించిన వింతలకు, మీ మహారాణి ప్రతిజాలం ఏమీ చేయలేదేం?!” అన్నాడు.

అప్పుడు కేసరిణి వినయంగా.. “అయ్యా! మీ సామర్థ్యం అనన్య సామాన్యమైనది కదా! మీ ప్రభావంలో వెయ్యోవంతు కూడా మా కాంతిసేన వద్ద లేదు. ఇప్పుడామె మిమ్మల్ని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉంది. విద్యలలో తనను ఎవరు ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని గతంలోనే ఆమె ప్రతిజ్ఞ చేసింది. కనుక రాజ్యలక్ష్మితోపాటు ఆమెను కూడా చేపట్టండి” అని విన్నవించింది.

రత్నపాదుడు పరిహాసంగా నవ్వి.. “కేసరిణీ! మీ రాజపుత్రిక చరిత్రంతా నేను గతంలోనే విన్నాను. ఇదివరకు చాలామందిని ఇలాగే మోసగించిందట కదా! మీ మాయలో పడటానికి నేను భద్ర శరభులు, శంతన వీరసేనుల వంటివాణ్ని కాను. ఆమె టక్కు - టమారాలు నాముందు చెల్లవు. మర్యాదగా మా గురుపుత్రుణ్ని విడుదల చేయకపోతే, మీ నగరాన్ని నట్టేట్లో ముంచిపోతాను” అన్నాడు.

“ఆర్యా! మీవద్ద నిజం దాచడం ఎందుకు? మేము చాలామంది వంచకులను మోసగించిన మాట నిజమే! తన మాయకు లోబడకుండా మిగిలిన వారినే వివాహం చేసుకోవాలని మా కాంతిసేన కోరిక. మీరు అన్నిటికీ అతీతులు కాబట్టే మిమ్మల్ని వరించింది” అని మరోసారి చెప్పింది కాంతిసేన.

“నేను మీ రాజపుత్రికను పెళ్లాడదలుచుకున్నప్పుడు కదా ఇదంతా. నాకు ఆమెపై అనురాగం లేదు. నాతో వాదించడం మాని, మా గురుపుత్రుణ్ని విడిపించి తీసుకురా” అని హుంకరించాడు రత్నపాదుడు.

కేసరిణి పోయి, కాంతిసేనకు అంతా నివేదించింది. ఆమె మరికొన్ని మాయోపాయాలు పన్ని, రత్నపాదుణ్ని లొంగదీయాలని ప్రయత్నించింది. కానీ, సఫలం కాలేదు. చివరికి కాంతిసేనే స్వయంగా అతని వద్దకు వెళ్లి, నమస్కరించి నిలబడింది.

“ఆర్యా! మీరు ఎరుగని ధర్మాలుండవు. భద్రుడు, శరభుడు ఉత్తమవంశంలో జన్మించిన వారైనా.. ఆ విద్యలకు అర్హులు కారు. టక్కరి %--% టమారి గజదొంగలు. వారి వద్ద మాయా విద్యలుంటే లోకానికి ఎంతటి అపకారమో ఆలోచించారా?! వీరసేనుడు రాజపుత్రుడే అయినా విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను అవమానించాలని ప్రయత్నించాడు. ఇక మీ గురుపుత్రుని చాపల్యం మీకు తెలియంది కాదు. వీళ్లందరినీ నేను పరాభవించక పోతే నా రాజ్యాన్ని నేను కాపాడుకోలేను. అటువంటి దుర్జనుల వద్ద అటువంటి విద్యలు ఉండకూడదు. కానీ, మీరు ఉత్తములు కనుక, అన్ని విద్యలూ ఉండవచ్చు. మీకిప్పుడే నా విద్యలను ధారపోస్తున్నాను. దయచేసి తీసుకోండి. మీ గురుపుత్రుణ్ని కూడా విడుదల చేస్తున్నాను” అని అతని హృదయం కరిగేలా మాట్లాడింది.“నీ విద్యలు మాకు అవసరం లేదు. మా గురుపుత్రుణ్ని విడుదల చేయి. అతను నీమీద మనసుపడ్డాడు కనుక, అతణ్ని వివాహమాడు” అన్నాడు రత్నపాదుడు.

“అయ్యా! సర్వజ్ఞులైన తమరే ఇలా సెలవివ్వడం ఆశ్చర్యంగా ఉంది. అధమునికి ఆలిగా ఉండటం కంటే, ఉత్తమునికి దాసిగా ఉండటం మేలని పెద్దలు చెబుతారు. అదీకాకుండా నన్ను విద్యలలో ఓడించిన వాడినే పెళ్లాడతానని ప్రతిజ్ఞ చేశాను. వ్రతభంగానికి ఒప్పుకోలేను” అని సమాధానం ఇచ్చింది కాంతిసేన.ఆమె మాటలను రత్నపాదుడు ఖండించాడు. దాంతో వారిమధ్య వాదం పెరిగింది. అది ఎంతకూ తెగలేదు. చివరికి జలంధరుడు వచ్చి, వారికి రాజీ కుదిర్చాడు.

గురువు ఆజ్ఞ మేరకు రత్నపాదుడు, కాంతిసేనను వివాహం చేసుకున్నాడు. కామందకుడు ప్రధాని అయ్యాడు. భద్ర, శరభులు, శంతనుడు పరిహాస సఖులుగా నియమితులయ్యారు. వీరసేనుణ్ని సామంతునిగా చేసుకుని, రత్నపాదుడు చాలాకాలం హాయిగా రాజ్యం చేశాడు.

# నానమ్మ పురాణం-1



ఏ‘నానమ్మ గురించి రాయడం మొదలుపెడితే.. ఓ పెద్ద గ్రంథమే అవుతుంది. నానమ్మకు కొన్ని పనుల విషయంలో పేటెంట్ ఉండేది. వాటిని మటుకు చాలా అందంగా, పరిపూర్ణంగా చేసేది. మిగతావాటి సంగతి నాకు తెలియదు.ఇంట్లో బావినిండా నీళ్లు, చేద బొక్కెన ఉన్నా.. ఎందుకోగానీ నీళ్లు చేది చిన్నచిన్న బిందెలు, చెంబుల్లో నింపి మూతలు పెట్టి ఉంచడం ఆమెకిష్టం. తెల్లవారి ఉదయాన్నే వాడని నీళ్లను పారపోసి మళ్లీ చేది నింపేది. నాకూ, అక్కకూ పొద్దున్నే మొహాలు కడుక్కోవడానికి చెంబుల్లో నీళ్లు చేది ఉంచేది. ఇక చలికాలం అయితే నీళ్లు మరీ చల్లగా ఉంటాయని.. కట్టెల పొయ్యి మీది కొప్పెరలో కాగుతున్న నీళ్లకు కొన్ని చన్నీళ్లు కలిపి గోరువెచ్చగా ఇచ్చేది. మేము తెచ్చుకుంటామని ఎంత చెప్పినా వినకపోయేది. మధ్యమధ్య ఆ పొయ్యిలో కట్టెలు జరిపి నిప్పులు తోడి చల్లార్చి, మళ్లీ కట్టెలు సర్ది మంట ఆరిపోకుండా చూసేది. ఆ బొగ్గులను పాలు కాచడానికి, పప్పు వండటానికి కుంపటి కోసం వాడేవారు. ఇంకా చిన్నప్పుడైతే చల్లారిన తరువాత పొయ్యిలో మెత్తటి బూడిద ఎత్తి, వస్త్రకాయిదం పట్టి మాకు పళ్లు తోముకోవడానికి ఇచ్చేది. అది ఎందుకో భలే రుచిగా ఉండేది. కట్టెల పొయ్యిలో ముందటి భాగంలో ఎక్కువ మంట తగలని చోట నిప్పులు బయటికి తోడి, వాటిమీద చిక్కుడు కాయలు కాల్చి, గింజలు ఒలిచి మాకు తినడానికి ఇచ్చేది.

నానమ్మ వారానికి ఒకసారి చల్ల చేసేది. రోజూ తీసి పెట్టిన మీగడంతా ఓ కుండలో వేసి, తాటికమ్మలతో చేసిన చుట్టకుదురుపై కుండను ఉంచేది. దాని మూతిని ఓ వదులు తాడుతో గుంజకు కట్టేది. కర్రతో చేసిన కవ్వపు చివరను కుండలో మీగడకు ఆనేట్టు ఉంచి.. పై చివరను మరో వదులు తాడుతో అదే గుంజకు కట్టేది. ఇక మధ్యలో రెండుమూడు చుట్లుగా కవ్వానికి తాడుచుట్టి.. రెండు చివర్లనూ ఒకసారి అటూ, ఒకసారి ఇటూ లాగుతూ చల్ల చిలికేది. వెన్న పడేదాకా అలా నిలబడి ఉండటమే కాదు, శ్రావ్యమైన గొంతుతో పాటలు కూడా పాడేది. ‘చల్లజెయ్యి గొల్లభామ, నడుము తిప్పు నంగనాచి’ పాట ఆమె దగ్గరే నేర్చుకుని.. మళ్లీ తన మీదే పాడేవాళ్లం. ఆమె అత్తగారి ఊరు గొల్లపెల్లి గనుక చిన్న నానమ్మను మేమే కాదు.. అందరూ ‘గొల్లమ్మ’ అనే పిలిచేవారు. “అఉయ్! నన్నే అంటున్నారే భడవలు!” అని మందలించేది.

చల్ల కవ్వం చేసే లయబద్ధమైన చప్పుడు, దాంట్లోంచి వెన్న రావడం, ఆ తరువాత దాన్ని వెచ్చబెట్టి నెయ్యి చేయడం.. ఇదంతా చూడటం మాకు ఇష్టంగా ఉండేది. సెలవురోజు గనుక అయితే.. ఆ పరిసరాల్లోనే తచ్చాడేవాళ్లం. అంతా అయ్యాక నానమ్మ మాకు పారిజాత ఆకులు తెంపి, వాటిల్లో వెన్న పెట్టేది. పైన పంచదార వేసేది. మేము లొట్టలేసుకుంటూ నాలుకతో అద్దుకుంటూ తినేవాళ్లం. పారిజాతం ఆకులు గరుగ్గా నాలుకకు గుచ్చుకునేవి. బాదం ఆకులుండగా పారిజాతం ఆకుల్లో ఎందుకు పెట్టేదో మాకు అర్థమయ్యేది కాదు. ఓ సారి అమ్మనడిగాను. మరి డౌట్స్ తీర్చుకోవాలిగా! “అమ్మా! నానమ్మ ఎందుకు గా బరుసు బరుసు చిన్న ఆకులల్ల వెన్న పెడ్తది?!” అని. అమ్మ నవ్వి “వెన్న ఆరోగ్యమే గానీ, ఆకలి గాకుండ కడుపుల మందం జేస్తదని గావొచ్చు. పెద్ద ఆకులల్ల పెడితె.. మీరు అట్లనే ఎక్కువ తింటరు గద! కృష్ణుడు జూడు.. వెన్న తినే ఉంటడు” అని చెప్పింది. అప్పటికి బుర్ర ఊపేశాను. ఈ మధ్య ఒకాయన బటర్ కాఫీ తాగితే బోలెడు శక్తి వస్తుందనీ, రోజంతా ఆకలేయదనీ చెపితే.. ఈ సంగతి కృష్ణుడికి అప్పుడే తెలుసన్నమాట అనుకున్నాను.

ఇక వెన్న తీశాక మిగిలిన ఆ పుల్లటి చల్లకోసం “గింతంత సల్ల పొయ్యిండ్రి!” అంటూ కొంతమంది రెగ్యులర్‌గా వచ్చేవారు. వాళ్లు సత్తుగిన్నెలో, మట్టి గురుగులో తెచ్చుకునేవారు. ఎవరైనా ఉత్త చేతుల్తో వచ్చినా “ఏంది!? చేతులూపుకొంట ఒచ్చినవ్? ఎండ్ల పొయ్యాలె?” అంటూ, తన దగ్గర స్టాక్‌లో ఉన్న మట్టి గురుగుల్లో పోసి ఇచ్చేది నానమ్మ.

అయితే ఎందుకో గానీ, నానమ్మకు కొందరు వ్యక్తులంటే అస్సలు పడేది కాదు. వారిలో వీరన్న ఒకడు. ఆర్థికంగా బాగా చితికిపోయిన వ్యాపార కుటుంబం వాళ్లది. బహు సంతానం. వాళ్లమ్మ పేరు యశోదనే గానీ.. పాలు, పెరుగు కొనుక్కునే స్తోమత లేదు. నానమ్మ చల్లజేసే టైంకి కరెక్టుగా ఓ చెంబుతో వీరన్న వచ్చేవాడు. ఏమీ మాట్లాడకుండా అలా మనసాల మధ్య గచ్చులో నిలబడేవాడు. చల్ల చేయడం పూర్తయి నానమ్మ అటు ఇటు తిరుగుతూ.. ఎటుపోతే అటు వెనకే తిరిగేవాడు. నానమ్మ చూసినా చూడనట్టు నటించేది. ఎప్పటికో గానీ.. “యేముడుది? ఏం గావాలె?!” అనడిగేది. ఆ మాటకే అతని మొహం గుమ్మడి పువ్వులా విచ్చుకుని..

“సల్ల.. సల్ల పొయ్యిమన్నది మా అమ్మ!” అనేవాడు.

“సడె చక్కదనం! బర్రెకు గింతంత తవుడు తెచ్చి పెట్టేది లేదుగాని, చల్ల పొయ్యాల్నా? మీ నాయిన గిర్నీలనే పని జేస్తుండె.. తవుడు తెస్తేంది పిలగా?!” అని అతని స్థాయికి మించిన సవాల్ విసిరేది నానమ్మ. కార్యసాధకుల గొప్ప లక్షణం సంయమనం. అది బోలెడంత ఉండేది వీరన్నకు. చిరునవ్వుతో అలాగే నిలబడేవాడు. ఈలోగా నాన్న చూసి.. “పాపం! గింత చల్లనట పొయ్యరాదే ఆ పిల్లగానికి!” అనేవాడు. దానికి నానమ్మ వెంటనే.. “ఆ! పోస్త తియ్! నా చేయి తీరలేదు. తొందరేంది!” అనేది. నాన్న అటు వెళ్లగానే వీరన్నను చూసి.. “నా ఎదురుంగ ఎందుకు నిలబడుడు?! కాస్త పక్కకు నిలబడు!” అనేది చిరాకుగా. వీరన్న చిరు నవ్వును మాత్రం వదలక పోయేవాడు. మొత్తానికి నానమ్మ చల్ల పోసిన తర్వాత తీసుకుని మరీ వెళ్లగలిగేవాడు. ఆ తర్వాత రోజుల్లో బతుకమ్మ పండుగలప్పుడు వాళ్ల చెల్లెలు తంగేడు పువ్వు కోసం మా ఇంటికి వచ్చేది. కానీ, ఆమెకు ఇలాంటి అనుభవం ఎదురయ్యేది కాదు. మేముగానీ నాన్నగానీ వెంటనే ఓ సంచిలో తంగేడు పువ్వులు ఇచ్చి పంపించే వాళ్లం. ఎందుకో మరి నానమ్మ వీరన్నకు మాత్రమే అలాంటి ట్రీట్‌మెంట్ ఇచ్చేది.

# ఇనాంల పిచ్చి ఉన్న రాజు చేసిన పని తెలిస్తే నవ్వకుండా ఉండలేరు!



ఎన్కట ఒక రాజు ఉండేటోడు. ఆయినెకు అయిందానికి, కాందానికి ఇరాం లేకుంట ఇనాంలిచ్చుడు పిస ఉంటుండె. మోక దొరికితె సాలు సబలున్న చప్రాసికెల్లి జాగిద్దారు దాంక.. ఎవ్వలు ఊకుండెటోల్లు గాదు. దొరికిన కాడికి బరుకుదురు. పాపం.. ఆపెతందుకు మంత్రి మాలెస్క కోశిష్ జేత్తుండె.. ఒక్కోపారి యాట్టకస్తుండె. ఒకసారి రాజు కొంతమందితోని అట్లట్ల తిరిగద్దమని అడివిలకు వోయిండు. తిరుగుతుండంగ ఒక శెట్టుమీన ఆయినెకు ఒక కొత్త పచ్చి గనవడ్డది. ఎంటనే సిపాయిలకు జెప్పి.. దాన్ని వట్టిచ్చి తెప్పిచ్చుకున్నడు. అది కొత్తగ గనవడవట్టె.. దాని పేరు కోసం అందర్ని ఇచారం జేసిండు. ఎవ్వలు జెప్పలేదు.ఆయినె కత ఎర్కనేగదా! ఆండ్లకెల్లి ఒకడచ్చి.. “రాజా! కొత్తది గద.. దాని పేరు దాన్నే అడుగుతె మంచిగుంటది” అంట వంగివంగి దండాలు వెట్టిండు. “మస్తు జెప్పినవ్!” అంట చెయ్యికున్న బంగారు కంకణం దీసి.. ఆనికి ఇనామిచ్చిండు రాజు. అటెన్క.. “నీ పేరేంటిదంట?” అంట పచ్చిని అడిగిండు. అది సప్పుడు జెయ్యలె. అంతట్లకే ఇంకో ఇకమతులోడు.. “రాజా! దీనికి చెవులు ఉండయి గద.. గందుకే అది మాట్లాడ్తలేదు. లేకుంటే సర్కార్ విలుత్తె గమ్మునుంటదా?” అంట ఇకిలించుకుంట జెప్పిండు. ‘శభాష్!” అంట మెచ్చుకుని.. ఆనికి ఇంకో చెయ్యికున్న కంకణం ఇచ్చిండు రాజు. గిట్ల పచ్చి మీదికెల్లి ఆడున్నోల్లంత నపరో ముచ్చట జెప్పి.. దొరికిన కాడికి బరుక వట్టిండ్రు. ఇగ ఇట్నే ఇడిసివెడ్తె.. పెయ్యిమీద బట్టగూడ మిగులదని మంత్రి ఆలోచన జేసిండు. ఆ పచ్చిని ఇడిసి పెట్టుమని సిపాయికి ఇశార జేశిండు. సిపాయి ఇడిసెటాళ్లకు.. అది తుర్రుమంట ఎగిరిపేయింది. “అయ్యో!” అంట రాజు బాద వడ్తుంటే, మంత్రి సముదాయించుకుంట.. “రాజా! అది మాట్లాడ్తలేదు. దానికి పేరు లేదు. మీదికెల్లి హుజూరైన మీ మాటనే ఇంటలేదు. ఇసొంటి పాగల్ పచ్చి మనకెందుకు? పోవుడే నయ్యం” అన్నడు. “శభాష్! మంత్రి.. మంచిగ చెప్పినవు. అది మనకెందుకు?” అంట మంత్రి ఈపుల గొట్టి.. అన్ని వొంగ మిగిలిన బంగారి మొల్తాడును మంత్రికి ఇనాం ఇచ్చిండు. మంత్రికి ఏం జెయ్యాల్నో సమజ్‌గాక.. మొల్తాడును తీసోక్ని దండం బెట్టిండు.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణేష్ ఉత్సవాలు





పెబ్బేరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణేష్ పూజ మరియు అన్న దానము కార్యక్రమము లో పాల్గొన్న శ్రీ.గౌ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు సార్ గారు మరియు శ్రీ.గౌ. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు సార్ గారు.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, %ూచీవీ% లు, ఆశా కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మహా గణాదిపతి వీడియో సాంగ్ ను విడుదల చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు టి ఎన్ వై ఆర్ మ్యూజిక్ యూట్యూబ్ యజమాని ఎల్లా రెడ్డి గారు మరియు జంగి రెడ్డి గారు రూపొందించిన మహా గనాధిపతి విడియో సాంగ్ ను మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి చేతుల మీదుగా %శీబుబఎవ% ఛానెల్ లో విడుదల చేశారు. మాజీ మంత్రి గారి వెంట గట్టు యాదవ్, గద్వాల కేశవులు, సూర్యవంశం గిరి జోహేబ్ హుస్సేన్,చిట్యాల రాము, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, రాజానగరం కుమ్మరి సత్యం,నాగేంద్ర%శీ%, అనుపటి రాము, తోట శీను, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 93 విద్యార్థులకు ఒకే టీచర్ ఏబీవీపీ ఆగ్రహం






పెబ్బేరు చెంచులవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 93 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు బోధిస్తున్నారని ఏబీవీపీ మండలి శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.నగర కార్యదర్శి శివ మాట్లాడుతూ %–% ఐదు తరగతులకు రెండు గదులు మాత్రమే ఉండడం, కొంతమంది విద్యార్థులు రేకుల షెడ్ కింద కూర్చోవాల్సి రావడం, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఏబీవీపీ డిమాండ్లు %–% వెంటనే ఉపాధ్యాయుల నియామకం, కొత్త భవనం నిర్మాణం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసింది. లేదంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించింది.

### నటుడు లోబోకు బిగ్ షాక్..

### ఏడాది జైలు శిక్ష విధిస్తూ.. కోర్టు తీర్పు

హైదరాబాద్: సినీ నటుడు లోబో అలియాస్ మహమ్మద్ ఖయ్యూమ్‌కు ఏడాది జైలు శిక్ష పడింది. లోబోకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ.. జనగామ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే.. 2108లో ఓ వీడియో చిత్రీకరణలో భాగంగా రామప్ప, లక్నవరం భద్రకాళి చెరువు ప్రాంతంలో లోబో తన బృందంతో పర్యటించారు. చిత్రీకరణ అనంతరం అదే సంవత్సరం మే21న వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామం వద్ద లోబో కారు డ్రైట్కవ్ చేస్తూ.. వస్తుండగా.. ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలోని ఇద్దరు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతిచెందిన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు విచారించిన జనగామ కోర్టు లోబోకు ఏడాది జైలు శిక్ష.. రూ.12,500 జరిమానా విధిస్తూ.. తీర్పు వెల్లడించింది.అయితే లోబో.. టాటూ ఆర్టిస్టుగా కెరియర్ మొదలుపెట్టారు. ఆ తర్వాత యాంకర్ గా తన ప్రయాణాన్ని మార్చుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోనే వనపర్తి నెంబర్ వన్

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో వనపర్తి జిల్లానే టాప్లో ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు

శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని 57 మందికి రూ. 57,06,612విలువైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, 38 మందికి రూ.9,81,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ మల్లరవి, మంత్రుల సహకారంతో వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారుపెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలానికి మొత్తం 800 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.

నియోజకవర్గానికి మొత్తం 3500 ఇండ్లను తెప్పిచ్చి ఇచ్చే బాధ్యత ప్రజలందరికి పెద్దపాలేరుగా ఉన్న మీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీసుకంటాడని హామీ ఇచ్చారుప్రతి ఒక్కరు బాధ్యతగా ఇళ్లను నిర్మించుకుంటే వారికి తన స్వంత ఖర్చులతో పట్టుబట్టలు తెచ్చి గృహప్రవేశం చేయించే బాధ్యత తనదేనని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పెబ్బేరు మండలంలోని రంగాపూర్ నుంచి అయ్యవారిపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరైందని, గత ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పారు.దేశచరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా 26 లక్షల మంది రైతులకు రూ.21000 లక్షల మేర రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. రానున్న మరో 15 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

# పేద విద్యార్థుల సంక్షేమానికి కొల్లిఫౌండేషన్ సేవలు





### కోయగట్టు పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి పంపిణి చేసిన కొల్లి కల్పనా చౌదరి

గిరిజన ప్రాంతాలలోని పేద విద్యార్థులకు విద్యను అందించాలని పాల్వంచ మండలం కోయగట్టు గ్రామంలో ఒక నెల క్రితం జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించడానికి గుర్తించిన 45 మంది నిరుపేద విద్యార్థులకు అండగ మేమున్నామంటు ముందుకు వచ్చారు కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్పనా చౌదరి. కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ సహకారంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోయగట్టు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, బ్యాగులు, నోటు పుస్తకాలతో పాటుగా స్టేషనరి ని అందించారు. ఈ సందర్బంగా కల్పనా చౌదరి మాట్లాడుతు కొల్లి ఫౌండేషన్ విద్యాభివృద్ధి పెంచేందుకు ఎల్లపుడు ముందుంటుందన్నారు. చదువుతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువుకుంటే ఏ రంగంలోనైనా రాణించగలరని ప్రతి ఒక్కరు విద్యను ప్రోత్సహించాలన్నారు. తల్లి తండ్రుల ఆశలు, ఆశయాలకు తగ్గట్లుగా పిల్లలు చదువుకోవాలని సూచించిన ఆమె పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరితేనే చదువుకు సార్ధకత లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడ ప్రభుత్వంతో కలిసి విద్యార్థుల ప్రయోజనం కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, భవిష్యత్ లో కోయగట్టు పాఠశాల పక్కా భవన నిర్మాణం కోసం సహాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. %వీజూజూం% కోయగట్టు ప్రధానోపాధ్యయులు %చీ.దీఅఎంష్ణుఎ% గారు మాట్లాడుతు పాఠశాలలో పిల్లల పరిస్థితి గురించి తెలిపిన వెంటనే స్పందించి మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన కోయగట్టు గ్రామానికి సరైన రహదారి లేకపోయిన వచ్చి విద్యార్థులకు అండగా నిలిచిన కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ గూడూరు సత్యనారాయణ, కో–ఆర్డినేటర్ రూప్లా నాయక్ లకు విద్యార్థులు,వారి తల్లితండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కొల్లి కల్పనా చౌదరి ని శాలువాతో సత్కరించి సన్మానించారు.

# స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

- ప్రజాసమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలి.
- రైతన్నను కంటతడి పెట్టిస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి.
- మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్.



ఇనుగుర్తి మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాలను పరిశీలించడానికి ప్రతి గ్రామం నుండి ఇద్దరినీ ఇన్చార్జిలుగా నియమించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే సాయంత్రం లోగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపాడు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ పదవులకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రతి సామాజిక వర్గం(కులాలు) నుండి ఇద్దరు పేర్లను తనకు పంపించాలని గ్రామ పార్టీ అధ్యక్షులకు ఆదేశించడం జరిగింది. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చి చేసిన మోసము, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందని అన్నారు. రెండు రోజుల్లో యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియా అందించనట్లయితే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డి కొండ వెంకన్న మండల టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య,మద్దెల సుధాకర్,జాటోత్ హరిచంద్, నామాల మహేష్, చిర్రగోని యకమూర్తి,ధారావత్ వీరు, నాయక్ మాజీ సర్పంచులు దార్ల రామ్మూర్తి, బానోతు రామన్న నాయక్, నీలం యాకయ్య, గుండ్రపెల్లి దేవేందర్, నాయకులు పింగళి శ్రీనివాస్,గండు నాగన్న, గడ్డం యాక మూర్తి,వడపల్లి కొండయ్య,బైరు కొమురయ్య, గాడుదుల రాజాలు, రాయిలి ఉప్పలయ్య, మలిశెట్టి రవి, బూర రజనీకాంత్, మునిగంటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జువైనల్ హోమ్ ను ఆకస్మికంగా తనిఖీలో..

# జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ,జిల్లా కేంద్రం లోని జువైనల్ హోమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన హోమ్ లోని గదులు పరిసరాలు ,కిచెన్ షెడ్ , డైనింగ్ హాల్, టాయిలెట్స్ పరిశీలించి, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడారు. జువైనల్ హోం లో ఉన్న వివిధ రకాల పిల్లల గురించి వివరాలు తెలుసుకున్నారు,అనాథ పిల్లలు, ఇంటి నుంచి పారిపోయినవారు, మాదకద్రవ్యాలకు బానిసలైన, పిల్లలు, చిన్న చిన్న కేసుల్లో ఉన్న బాల సదనంలోని బాలుర వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. వారిలో మార్పు కోసం క్రీడా సాంస్కృతిక సామాజిక అంశాల మీద శిక్షణ ఇవ్వాలని తెలిపారు.

ఇట్టి తనిఖీ లో జువైనల్ హోం సూపరింటెండెంట్ కృష్ణవేణి, డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ బాబు తదితరులు పాల్గొన్నారు.